TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 8490617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 67 బుధవారం, ఏప్రిల్ 01, 2026, పేజీలు - 08 వెల : 4/-

## తెలంగాణకు కేంద్రం సూపర్ న్యూస్

# ప్రత్యేక నిధులు విడుదల గ్రామాలకు పండుగే

**హైదరాబాద్ :**తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలోని గ్రామాలకు ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఆరు రాష్ట్రాలకు కేంద్రం రూ.1500 కోట్లకుపైగా గ్రాంట్లు రిలీజ్ చేసింది. ఇందులో తెలంగాణలోని పంచాయతీ రాజ్ సంస్థలకు రూ.247.94 కోట్ల అన్ టైడ్ గ్రాంట్స్ కేటాయించారు. ఈ నిధులు రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు ఉపయోగించనున్నారు. గ్రామాల్లో రోడ్లు, నీళ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం లాంటి మౌలిక సదుపాయాలు ఆ నిధులతో కల్పించనున్నారు. రాష్ట్రంలోని 12600 గ్రామ పంచాయతీలకు వీటిని వినియోగించనున్నారు.కేంద్రం కొత్త నిబంధనఉద్యోగుల జీతాలకు కాకుండా పంచాయతీల్లో అభివృద్ధి పనులకు మాత్రమే ఈ నిధులు ఉపయోగించాలని కేంద్రం నిబంధన విధించింది. ఆ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టనున్నాయి. గ్రాంట్ల విడుదలకు సంబంధించి కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి విడత గ్రాంట్స్‌ను ఇప్పుడు విడుదల చేసింది. ఈ గ్రాంట్స్‌ను గ్రామ సభ ఆమోదంతో ఖర్చు చేయాల్సి



ఉంటుంది. మురుగు కాల్వల మరమ్మత్తులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు, శ్మశాన వాటికల నిర్మాణం వంటి పనులకు వేగం పుంజుకుంది.

ఉపయోగించనున్నారు. సిబ్బంది జీతాలు, ఆఫీసుల ఖర్చులకు వీటిని ఉపయోగించకూడదు. ఈ నిధులను కేంద్రం నేరుగా స్థానిక సంస్థల అకౌంట్లలో జమ చేయనుంది.ప్రతీ రూపాయి ఆడిట్‌నిధులు అక్రమదారి పట్టకుండా కేంద్రం కఠిన నిబంధలను తీసుకొచ్చింది. ప్రతీ రూపాయి ఆడిట్ చేయాలి. అలాగే ఆన్‌లైన్‌లో గ్రామ పంచాయతీలు తమ అభివృద్ధి కార్యక్రమాల గురించి నమోదు చేయాలి. ఇక ప్రభుత్వం ఈ నిధులను గ్రామ పంచాయితీలకు బదిలీ చేసి పనులు వేగంగా పూర్తయ్యేలా చేయాలి. అయితే తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ముగిడయంతో సర్పంచ్‌లు బాధ్యతలు చేపట్టారు. అప్పటివరకు ఉన్న రెండేళ్ల ప్రత్యేక అధికారుల పాలన ముగిసింది. సర్పంచ్‌లు రావడంతో గ్రామాల్లోని అభివృద్ధి పనుల్లో

# ఎల్డీఎఫ్ గెలుపును

## కోరుకుంటున్న మోదీ.

**కన్నూరు:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించా రు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎ ఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుం టున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్ కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూ రులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. రెండు సిద్ధాంతాల మధ్య పోరుఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. శబరిమలపై ఎందుకు మౌనంప్రధానమంత్రి



ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.


# ప్రపంచ మార్కెట్‌లో విశ్వసనీయ సెమీకండక్టర్ సప్లయర్‌గా భారత్

**న్యూ ఢిల్లీ :**దేశంలోని ప్రతి ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా గత బడ్జెట్లో తాము సెమీకండక్టర్ మిషన్ 2ను ప్రారంభించామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని సనంద్‌లో కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపచం సెమీకండక్టర్ సప్లై చైన్‌లో ఒక భారతీయ కంపెనీ చేరడం చాలా గర్వకారణమని అన్నారు.ప్రపంచ మార్కెట్లో విశ్వసనీయ సెమీకండక్టర్ సరఫరాదారుగా భారత్? తన పాత్రను బలోపేతం చేసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కొవిడ్?-19 మహమ్మారి సమయంలో సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడినప్పుడు, భారత్ సెమీకండక్టర్ తయారీకి కేంద్రంగా మారాలని మా ప్రభుత్వం నిర్ణయించుకుంది. అందుకే భారత్? 2021లో సెమీకండక్టర్ మిషన్?ను ప్రారంభించిందని ఆయన అన్నారు. అయితే ఇది కేవలం ఒక పారిశ్రామిక విధానం మాత్రమే కాదని, భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు మార్పులకు భారత్ కేవలం ఒక సాక్షిగా కాకుండా, ఆ మార్పునకు నాయకత్వం వహించే సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్ విశేషాలుమంగళవారం గుజరాత్‌లోని సనంద్‌లో కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మైక్రాన్ ప్లాంట్ తర్వాత దేశంలో అందుబాటులోకి వచ్చిన రెండో అతిపెద్ద సెమీకండక్టర్ యూనిట్ ఇదే కావడం విశేషం. సుమారు రూ.3,300 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఈ ప్లాంట్, చిప్‌ల తయారీలో భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపించనుంది. ఇక్కడ ప్రధానంగా అడ్వాన్స్‌డ్ ఇంటెలిజెంట్ పవర్ మాడ్యూల్స్-'ఐపీఎం'లను తయారు



చేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక మోటార్ డ్రైవ్‌లు, గృహోపకరణాల్లో విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి ఈ ఐపీఎంలు ఎంతో కీలకం. ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ అప్లికేషన్లకు అవసరమైన కాంపాక్ట్, రిలయబుల్ పవర్ స్విచింగ్ సెమీకండక్టర్లను ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఈ ప్లాంట్ నుంచి రోజుకు 63.3 లక్షల యూనిట్ల ఉత్పత్తి జరగనుంది. భారత చిప్ ఎకోసిస్టమ్‌లో ఉన్న అంతరాన్ని పూరించడమే కాకుండా, ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్‌లో భారత్ కీలక శక్తిగా ఎదగడానికి ఈ ప్లాంట్ దోహదపడనుంది.

## మా దగ్గర చమురు కొనండి- లేదంటే హర్మూజ్ జలసంధిని దాటి తెచ్చుకోండి



**అమెరికా:** పశ్చిమాసియాలో యుద్ధం ముదురుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలస ంధి విషయంలో మిత్రదేశాలపై మండి పడ్డారు. ఇరాన్‌పై దాడుల్లో అమెరికాకు సహాయం చేయని దేశాలకు రెండు ఆప్షన్లు ఇచ్చారు. ఇరాన్‌ను నిర్వీర్యం చేయడంలో పాలుపంచు కోవ డానికి నిరాకరించిన దేశాలు అమెరికా నుంచి చమురును కొనుగోలు చేయాలని, లేదంటే హర్మూజ్ జలసంధి దాటి చమురు తెచ్చుకోవాలని సూచించారు. ఈ మేరకు ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ పెట్టారు.

## తెలంగాణలో

# చికెన్ షాపులు బంద్

**హైదరాబాద్:** చికెన్ ప్రియులకు ఇది గుండె పలిగే వార్తే. రాష్ట్రంలో ఈ రోజు నుంచి చికెన్ దుకాణాలు మూతపడ నున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు రిటైల్ షాపులకు కమీషన్ తగ్గించాయని వెంటనే వాటిని పెంచాలని డిమాండ్ చేస్తూ అప్పటివరకు దుకాణాలు మూసివే యాలని చికెన్ షాపుల అసోసియేషన్ నిర్ణయించింది. తమకు న్యాయం చేయాలంటూ మహాధర్నాకు పిలుపునిచ్చా రు. కిలో చికెన్‌పై ప్రస్తుతం ఇస్తున్న మార్జిన్‌ను రూ. 26ను రూ.30 వరకు పెంచాలన్నది వారి ప్రధాన డిమాండ్. దీనికోసమే రేపటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా చికెన్ షాప్‌ల బంద్ చేపట్టాలని నిర్ణయించారు. హైదరాబాద్‌లోని తార్నాకలో ఏర్పాటు చేసిన రాష్ట్ర చిల్లర దుకాణాల యజమానుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పౌల్ట్రీ కంపెనీలు స్పందించాలి : రోజురోజుకు పెరుగుతున్న



అద్దెలు, కూలీల జీతాలు, విద్యుత్తు బిల్లులు, రవాణా ఛార్జీల నిర్వహణ భారంగా పరిణమి స్తున్న నేపథ్యంలో కంపెనీలు చెల్లించే మార్జిన్ న్యాయబద్ధంగా లేదని, తమకు నష్టాలే మిగులుతున్నాయని అసోసియేషన్ ఆక్షేపించి ంది. ఉదయం 9 గంటల నుంచి దుకాణాలు బంద్ చేసి ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేయబోతున్నట్లు సభ్యులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పౌల్ట్రీ కంపెనీలు స్పందించాలని తెలంగాణ రాష్ట్ర చిల్లర దుకా ణాల యజమానుల సంఘం డిమాండ్ చేసింది.

# ఏపీ రాజధానిగా 'అమరావతి'

## విభజన చట్ట సవరణకు కేంద్రం సిద్ధం!



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని విష యంలో గత కొన్నేళ్లుగా సాగుతున్న సందిగ్ధతకు కేంద్ర ప్రభుత్వం ముగింపు పలకబోతోంది. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక మరియు అధికారిక రాజధానిగా ఖరారు చేస్తూ, దానికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు 'ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లు-2026'ను రేపు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. మార్చి 28న ఏపీ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని గౌరవిస్తూ కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల అమరావతి ఇక కేవలం ఒక నగరం మాత్రమే కాదు, దేశ చట్టం గుర్తించిన ఆంధ్రుల రాజధానిగా మారబోతోంది. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు, పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ఉంచాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ఇప్పటికే ముగియడంతో, ఏపీకి సొంత రాజధానిపై స్పష్టమైన చట్టం అవసరమైంది. పాత చట్టంలోని సాంకేతిక లోపాలను సవరిస్తూ, ఇకపై ఆంధ్రప్రదేశ్ రాజధాని 'అమరావతి' అని కేంద్రం స్పష్టంగా చట్టంలో చేర్చనుంది. దీనివల్ల భవిష్యత్తులో రాజకీయ మార్పులు వచ్చినా, రాజధానిని మార్చే అవకాశం ఉండదు. ఇది అమరావతికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది.ఈ బిల్లుపై రేపు లోక్‌సభలో సుమారు గంట పాటు చర్చ జరగనుంది. అక్కడ ఆమోదం పొందిన వెంటనే, ఈ బిల్లును రాజ్యసభకు పంపిస్తారు. రేపు లేదా ఎల్లుండి కల్లా రాజ్యసభలో కూడా ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ చట్టం అమలులోకి వస్తే, అమరావతికి రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లభిస్తుంది. దీనివల్ల గత కొన్నేళ్లుగా రాజధానిపై ఉన్న అయోమయం పూర్తిగా తొలగిపోయి, రాష్ట్ర అభివృద్ధికి కొత్త బాటలు పడతాయని భావిస్తున్నారు.ముఖ్యంగా, రాజధాని విషయంలో స్పష్టత లేకపోవడంతో ఇప్పటివరకు వెనకడుగు వేసిన అంతర్జాతీయ కంపెనీలు, భారీ పరిశ్రమలు ఇప్పుడు ఏపీకి వచ్చే అవకాశం ఉంది. కేంద్రమే నేరుగా చట్ట సవరణ చేస్తుండటంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరుగుతుంది. ఫలితంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక భవిష్యత్తుకు ఈ బిల్లు ఒక గొప్ప మలుపు కానుంది.

# ఆస్పత్రి నుంచి సోనియాగాంధీ డిశ్చార్జ్



**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియాగాంధీ వారంరోజుల తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రి వైద్యులు ఓ ప్రకటన చేశారు. ఈనెల 24న రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో జ్వరంతో ఆస్పత్రిలో చేరిన సోనియా ఏడు రోజులపాటు చికిత్స పొందారు. ప్రస్తుతం సోనియా కోలుకో వడంతో డిశార్చ్ చేశారు.గత మార్చి 24 రాత్రి 10:30 గటంల సమయంలో జ్వరంతో సోనియా గాంధీ సర్ గంగా రామ్ ఆసుపత్రి లో చేరారు. వైద్యుల బృందం సమగ్ర పరీక్షలు నిర్వహించగా, ఆమెకు సిస్టమిక్ ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధరించారు. అనంతరం యాంటీబ యాటిక్స్‌తో చికిత్స ఇవ్వడం ప్రారంభించారు. సోనియా గాంధీ అనారోగ్యానికి వాతావరణ మార్పులు, ఢిల్లీ కాలుష్యం ప్రధాన కారణమని వైద్యులు వెల్లడించారు. ఛాతీలో బిగుతు, స్వల్ప శ్వాసకోశ సమస్యలతో సోనియా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రిలో వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు.ఆరోగ్యం మెరుగుపడ టంతో డిశ్చార్జ్‌సోనియా గాంధీకి సిస్టమిక్ ఇన్‌ఫెక్షన్‌కు యాంటీబయాటిక్స్‌తో చికిత్స అందించారని ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. డాక్టర్ డీఎస్ రాణా, డాక్టర్ ఎస్ నంది, డాక్టర్ అరూప్ బాసు పర్యవేక్షణలో చికిత్స అందించినట్లు చెప్పారు. చికిత్సకు సోని యా మంచి స్పందన చూపడంతో ఆరోగ్యం మెరుగుపడిందని వైద్యులు వెల్లడించారు. దీంతో మంగళవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తంగా, సోనియా ఆరోగ్యం స్థిరంగా ఉండటంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ తదుపరి చికిత్స కొనసాగించనున్నారు.అస్తమాతో బాధప డుతున్న సోనియాసోనియా గాంధీ కొంతకాల ంగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. బ్రాంకియల్ అస్తమాతో బాధపడుతున్నారు. విదేశాలకు కూడా వెళ్లారు. ఢిల్లీలో కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటారు.ప్రదేశ్‌లో పర్యటిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆరోగ్యం క్షీణించింది. అక్కడే శిమ్లా ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. 2022 సెప్టెంబర్‌లో ఆమె చికిత్స కోసం

# జులై నాటికి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని

## సీఎం చంద్రబాబు కీలక ప్రకటన!



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా 'సం జీవని' ప్రాజెక్టును జులై నెల నాటికి పూర్తిస్థా యిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఈ ప్రాజెక్టుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం విషయంలో అందరూ ఒక ఉద్యమంలా పనిచేయాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవు తుందని ఆయన పిలుపుని చ్చారు.ప్రస్తుతం చిత్తూరు జిల్లా కుప్పం నియోజ కవర్గంలోని నారావారిపల్లెలో ఈ సంజీవని ప్రాజెక్టు విజయ వంతంగా కొనసాగుతోంది. ఇదే నమూనాను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్ నెల నుండి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు మరియు వైద్యాధికారులు నేరుగా ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే ఏడాది కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 56.40 లక్షల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం తీసుకురావడానికి ప్రతి నెలా నాలుగో శనివారం నాడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్' పేరుతో గ్రామసభలు, ఉచిత హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత దగ్గర చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన వెల్లడించారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు.

# మట్టివాసనలో మానవత్వం... మంజుల కవిత్వ గాథ

**బాల్యం :**

పల్లె పరిమళంలో పుట్టిన వ్యక్తిత్వం
మట్టివాసనలో మమకారం కలిసిన ఆ పల్లె గాలి...
అక్కడే మంజుల పత్తిపాటి అనే ఒక సున్నిత హృదయం రూపుదిద్దుకుంది.ఆలేరు పల్లె గాలిలో, మట్టి పరిమళంలో పెరిగిన ఆ చిన్నారి... పుస్తకాలతో పాటు జీవితాన్ని కూడా చదివింది.

రాధ--నర్సింహారావు దంపతులకు మూడవ సంతానంగా జన్మించిన ఆమెకు, తండ్రి ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధి కాదు---అది విలువల బాట.

1974లో ఆలేరు నేలపై పుట్టిన ఆ చిన్నారి, పుస్తకాల మధ్య మాత్రమే కాదు, ప్రకృతి ఒడిలో కూడా పెరిగింది. అల్లారుముద్దుగా పెరిగినా, ఆ పల్లె జీవితం ఆమెకు మానవత్వాన్ని నేర్పింది.

టైపింగ్ హయ్యర్, లోయర్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం---ఆమె పట్టుదలకి నిదర్శనం.

తన చిన్ననాటి జ్ఞాపకాలను "పల్లెటూరి జ్ఞాపకాలు"గా పదాల్లో నింపినప్పుడు---ఆమె హృదయం కవిత్వంగా పలికింది.

వివాహం :

బాధ్యతల బాటలో బలమైన అడుగులు
చిన్న వయస్సులోనే వివాహం...
జీవితం ఒక్కసారిగా బాల్యాన్ని వెనక్కి నెట్టేసి బాధ్యతల వైపు నడిపింది.

బావి నీళ్ళ బరువు కేవలం భుజాలపై కాదు---జీవితంపై పడింది.

బిందెలు మోసిన చేతులు, కట్టెల పొయ్యిపై వండిన వేళ్లు---కష్టాల్ని కరిగించి బలంగా మారాయి తర్వాత కలం పట్టి సమాజాన్ని మేల్కొలిపాయి.

ప్రతి కష్టం ఆమెను కూల్చలేదు---మరింత గట్టి చేసింది. ఆ కష్టాల్లో ఆమె చిరునవ్వు చచ్చిపోలేదు...
అదే ఆమె అంతర్ముఖ బలానికి నిదర్శనం.

వీణా కార్యాలయంలో టైపిస్ట్‌గా పనిచేసి, తరువాత ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తూ---
ఒక మహిళగా, ఒక తల్లిగా, ఒక వ్యక్తిగా తన పాత్రలను సమర్థంగా నెరవేర్చింది.

**రాజకీయ ప్రస్థానం:**

ప్రజల మధ్య పుట్టిన నాయకత్వం
స్వార్థం లేని సేవాభావం---అదే ఆమెకు అసలైన గుర్తింపు.స్వల్ప వేతనంలోనూ అవసరమైన వారికి చేయూతనిచ్చిన ఆ మనసు, రాజకీయాలకు మార్గం చూపింది.అందరిలో కలసి పోయే, అందరి కష్టాల్లో పాలుపంచుకునే తత్వాన్ని గ్రహించిన వారి జీవిత భాగస్వామి **మంజుల పత్తిపాటిని తొలిసారిగా** రాజకీయ- రంగప్రవేశం చేయించారు. మండల కేంద్రంలోని



మన్నెవారి తుర్కపల్లి నుండి దీ=ూ పార్టీ తరుపున 2018 లో వీూజగా పోటీ చేసి రెండు ఓట్ల తేడాతో ఓడినా---ఆమె సంకల్పం మాత్రం ఓడిపోలేదు. దీ=ూ పార్టీ మండల అధ్యక్షురాలిగా, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, ప్రజల సమస్యలను తనవిగా భావించింది. రైతుల కష్టాలపై స్పందిస్తూ, రైతు సమస్యలపై గళమెత్తుతూ మార్కెట్ వ్యవసాయ కమిటీలో సేవలు అందించారు. రైతులకు గోనె సంచులు అందుబాటులో ఉంచుతు
లారీల కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు.

రైతులకు సేవ చేస్తూ కరోన సమయంలో నిత్యావసర సరుకులు ప్రజలకు అందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆమె నాయకత్వం కేవలం పదవి కాదు, బాధ్యతగా మార్చుకొన్నది.

సామాజిక సేవ చేస్తూ వారి కష్టాలను ప్రత్యక్షంగా చూసిన తర్వాత సాహిత్య రచనల పట్ల ఆమె ఆసక్తి కనపరచినారు. అందుకు ఇంకో కారణం ఆమె పడిన కష్టాలు కూడా.

రాజకీయ ప్రయాణంలో ఊరు ఊరు తిరుగుతున్నఅప్పుడు ప్రత్యక్షంగా ప్రజల సాధక బాధలు తెలుసుకొని స్పందించి అధికారులకు తెలియచేసి సమస్య పరిష్కారం చేసేది

**అక్షరయాత్ర;**

హృదయం పలికిన కవిత్వం
జీవితాన్ని దగ్గరగా చూసిన కళ్లకు...
బాధను అనుభవించిన హృదయానికి...
కవిత్వం ఒక సహజ స్పందన.


మంజుల గారి కలం---కేవలం అక్షరాలు కాదు, అనుభవాల ప్రవాహం. ఆమె జీవితానుభవాలే ఆమె కలానికి మసి అయ్యాయి. మూడు వందలకు పైన కవితలు రాసింది. రైతుల కష్టం, మహిళల వేదన, బాల్యపు జ్ఞాపకాలు, ప్రకృతి పరిరక్షణ...
ప్రతి అంశం ఆమె కవితల్లో జీవిస్తుంది.

రైతుల కష్టాలు, మహిళల అగచాట్లు,బాలకార్మిక వ్యవస్థ గురించి, పండుగలకు పకృతికి గల సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ గురించి, బాల్య స్మృతులు, ఓటు హక్కు విలువ,
కళాకారుల కష్టాలు, స్త్రీ హృదయం, సాంఘిక అంశాలపై మరియు కళాకారులు దేవుని రూపాలు, అమ్మ హృదయం, శ్రీ సీతారామ దివ్య చరితం, చివరి దుప్పటి వంటి వంటి రచనలు- ఆమె అంతరంగ గాథలకు ప్రతిబింబాలు.

పత్రికలు, ఆన్‌లైన్ వేదికలు---అన్నింటిలో ఆమె కవిత్వం పాఠకుల హృదయాలను తాకుతోంది.

**ముగింపు**

మట్టిలో మొలిచిన మానవత్వం, పద్యంగా వికసించింది
మట్టిలో పుట్టి...
కష్టాల్లో కరిగి...
సేవలో వెలిగిన ఒక జీవితం---మంజుల పత్తిపాటి.
ఆమె కలం కేవలం రాయదు...
మనసులను మేల్కొలుపుతుంది.
బాధను పలుకుతుంది.
ప్రకృతిని కాపాడమని పిలుస్తుంది.
మట్టివాసనలో మొలిచిన ఆ మానవత్వం...
ఈరోజు కవిత్వంగా వికసించి,
సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.



# ఉచిత కంటి వైద్య శిబిరానికి

**- గోవిందరావుపేట మండల మెడికల్ షాప్ అసోసియేషన్ తరపున కొన్ని మందులు స్పాన్సర్**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
గోవిందరావుపేటమండలం ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి
సంఘం సభ్యులు కందాల తిరుపతి
మెడికల్ షాపు అసోసియేషన్ ప్రెసిడెంట్ మధు
ప్రధాన కార్యదర్శి ధనుంజయ్
క్యాషియర్ సునీల్
సుమన్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

**- ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర,**

**- మాజీ జెడ్పిటిసి కె ,వరలక్ష్మి**



**తుగ్గలి మార్చి 31(నమస్తే భారత్):**-రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని సోమవారం ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి కే, వరలక్ష్మి,మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు అరగంట పాటు వీరిద్దరి మధ్య సంభాషణ జరిగిందని తుగ్గలి మండలం పరిస్థితులను లోకేష్ కి వివరించినట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి కే, వరలక్ష్మి,తెలిపారు. ఈ సందర్భంగా తుగ్గలి మండలంలో నీ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఆయన తెలియజేశారు. తుగ్గలి మండలంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి, అభివృద్ధి కి పూర్తి సహకారం కావాలని కోరాగా, నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తుగ్గలి నాగేంద్ర దంపతులు,వివరించారు.

# సొంత ఇంటి కలసాకారం కౌన్సిలర్ ఎస్పీ శివ

**- నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ**

**- 26వ వార్డులో ముగ్గురికి ఇళ్ల పట్టాలు అందజేత**



**నమస్తే భారత్ షాద్ నగర్, మార్చి 31:** పేద ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల నెరవేరిందని 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివ తెలిపారు. మంగళవారం తన వార్డులో ముగ్గురు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన పట్టాలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని ఎస్పీ శివ అన్నారు.లబ్ధిదారుల వివరాలను మీడియాకు వెల్లడించిన ఆయన, ఎనుముల మల్లిక, గంగిశెట్టి పార్వతమ్మ, మినుగుల అభిలాష్‌కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేసినట్లు తెలిపారు.ఇళ్ల పంపిణీతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డా. వై. అనూప్ రావు గారు.





భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోరుట్ల కు చెందిన డా. వై. అనూప్ రావు గారిని నియమించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు చీ. రామచంద్ర రావు గారు, ఇట్టి నియామకానికి సహకరించిన ఇందురు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ గారికి మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు తిరుమల వాసు, రుద్ర సుజాత, కలాల రాధ సాయిచందు, గూగులోతు శ్రీకాంత్, కోరుట్ల మండల ప్రెసిడెంట్ పంచరీ విజయ్, కోరుట్ల టౌన్ సెక్రెటరీ రాజేందర్, సాగర్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, సుధావేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్, బేక్కం అశోక్, మ్యాకల గణేష్, తులసి కృష్ణ, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాగంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు

# కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి

**- ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రం ప్రారంభించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి...**




**నమస్తే, భరత్,,,31=3=2026=నారాయణపేట జిల్లా,,మక్తల్ పట్టణంలోని**కొత్తసూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 28వ సంవత్సర వార్షిక మజ్జిగ అంబలి కేంద్రంను మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మంగళవారం ప్రారంభించారు. కొత్త సూర్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో సోదరులు కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డాక్టర్ కిరణ్ తదితరుల సమక్షంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రజలకు ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రంను ప్రారంబించారు. గత 27 సంవత్సరాల నుంచి అంబలికేంద్రంను మఖ్తల్ పట్టణంలో కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. బీదవారి పెళ్లిళ్లకు, పుస్తెలు, మెట్టలు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నామని కొత్త సూర్యనారాయణ గుప్తాతెలిపారు. పేదవిద్యార్థులు చదువుకునేందుకు ఆర్థికసాయం సైతం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సేవాకార్యక్రమాలు చేపడుతున్న కొత్త సూర్యనారాయణగుప్తా, సోదరులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి,లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, బి.చంద్రకాంత్ గౌడ్, బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి , గణేష్, కట్టా సురేశ్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, దేవరింటి నరసింహారెడ్డి, గోలపల్లి నారాయణ, చిన్న హనుమంతు, బి. నర్సింలు, అన్వర్, మనన్, కావలి ఆంజనేయులు, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీంపటేల్, పి.రంజిత్ రెడ్డి ,శుభోదయ రాములు, మందుల నరేందర్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్ధన్, చందాపూర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**నమస్తే భారత్ :-తొర్రూర్**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మడిపల్లి.గ్రామానికి చెందిన అల్లం నర్సింహ (85) అనారోగ్య సమస్యల వల్ల ఇటీవల మరణించారు..విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిమడిపల్లి గ్రామ మాజి ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి, మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి.గార్లు 25కేజీల బియ్యం మరియు 3000 రూపాయల నగదుని బాధిత కుటుంబానికి అందజేశారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గార్ల సహకారంతో అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ గడిల మాధవి సాయిలు,మడిపల్లి గ్రామ 2వ వార్డు మెంబర్ మహంకాళ సంపత్, రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చర్లపల్లి వెంకటరమణ ,మడిపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి వల్లంల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, తొర్రూర్ పట్టణ నాయకులు తూర్పాటి రాంబాబు, తూర్పాటి సాయి ముఖేష్ , యాకూబ్, వేర్పుల వెంకన్న, ఏర్పుల మంజుల, దేవేందర్ బానోత్ , మీన రెడ్డి,బుచ్చి రెడ్డి ,వేర్పుల హరీష్ , మస్తాన్,కిన్నెర గురవయ్య, అల్లం రామారావు, పస్తమ్ బిక్షం అబ్బనపురి వెంకట చారి,యర్రం రాజు,నడిగడ్డ మధు,తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు మరమ్మతు పూర్తికాక ప్రమాదాలు

**ద్విచక్ర వాహనాలు జారిపడి పలువురికి తీవ్ర గాయాలు**



**నమస్తే భారత్ :-తొర్రూరు**

వరంగల్-- ఖమ్మం జాతీయ రహదారి మృత్యుదారిగా మారుతున్నా జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ(ఎన్ హెచ్ ఏ ఐ) అధికారులు స్పందించడంలేదు.దానినిర్వహణ అధ్వానంగా మారుతోంది. రోడ్డు మరమ్మత్తులో భాగంగా ఇటీవల వెలికట్ట గ్రామ శివారులో మూడు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి పనుల నిర్వహణలో భాగంగా రోడ్ మిల్లింగ్ పేరిట పై పొరను తొలగించారు. సాధారణంగా హైవేలపై రోడ్డు ఎత్తు పెరగకుండా చూడటానికి లేదా పాత బీటీ పొర దెబ్బతిన్నప్పుడు కొత్తది వేయడానికి ముందు ఈ ప్రక్రియను చేపడతారు. లేయర్ తొలగించినప్పటికీ పది రోజులుగా తిరిగి కొత్తవి వేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వెలికట్ట శివారు దాబా సమీపంలోని ఇటుకల బట్టి ఎదురుగా జాతీయ రహదారి లేయర్ తొలగించడంతో ఎగుడు దిగుడుగా ఉండి వాహనదారులు గాయాల పాలవుతున్నారు. ఇప్పటికీ సుమారు 40 మంది వరకు గాయాల పాలయ్యారు. సుమారు పదిమంది ప్రాణాపాయ స్థితికి వెళ్లారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి రూ . వేలల్లో సమర్పించుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది.ఐదేళ్లకోసారి కొత్త లేయర్ వేయాల్సి ఉన్నాఅధికారులు, నిర్మాణసంస్థ యజమానులు పనులుచేయట్లేదు. గుంతలు పడినప్పుడు మరమ్మతులుచేసి వదిలేయడంతో ప్రమాదాలకు కారణమవుతోంది.రహదారి అధ్వాన పరిస్థితులకు వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యం తోడవడంతో పలువురి ప్రాణాలు గాల్లో.కలిసిపోతున్నాయి.జాతీయ రహదారి కావడంతో భారీ నుంచి అతి భారీ వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ జాతీయ రహదారి వెంట కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఈ లేయర్ తొలగింపు వల్ల ఏమరపాటుగా డ్రైవింగ్ చేసే ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాల పాలవుతున్నారు. స్థానికుడు పడిదల మధుకర్ రావు మాట్లాడుతూ..జాతీయ రహదారి పై లేయర్ తొలగింపుతో వాహనదారుల ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. పనులు నత్త నడకన సాగడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం తొరూరుకు వచ్చే వాహనదారులు కిందపడి ప్రాణాలమీదికి.తెచ్చుకుంటున్నారు. ఎన్ హెచ్ అధికారులు స్పందించి పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రమాదాలు నివారించాలని కోరారు.

# 2 లక్షలు రైతు రుణమాఫీ చెయ్యాలి Bks.

**--నమస్తే భరత్,,,31/3/2026/నారాయణపేట జిల్లా నందు**



తాసిల్దార్ కార్యాలయం నారాయణపేట నందు భారతీయ కిసాన్ సాంగ్ నారాయణపేట పట్టణ మండల కమిటీ పిలుపుమేరకు గతంలో ప్రభుత్వము ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తా అని హామీ ఇచ్చి ఇంతవరకు చేయని కారణంగా బ్యాంకులో రుణాలకు వడ్డీలు పెరిగిపోయి అప్పులు ఎక్కువ కావడం వల్ల రైతాంగం ఆందోళన చెందుతుంది అదేవిధంగా ఈ ప్రాంతంలో వ్యవసాయ పంటలు ఆరుగాలం పండించిన అడవి పందులు జింకలు, నెమలిల్లా కోతుల వల్ల పంటలు నాశనం అవుతున్న సందర్భంగా ఇట్టి విషయాన్ని భారతీయ కిసాన్ సాంగ్ దృష్టి సాధించి తాసిల్దార్ అమరేందర్ కృష్ణ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగినది ఇట్టి విషయాన్ని నగర ఉపాధ్యక్షులు బాపనపల్లి రాము తంగు విశ్వనాథ్ రెడ్డి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గంప ఆధ్వర్యంలో నారాయణపేట బైరం కొండ జిల్లాల పూర్ జాజపురం షేర్నపల్లి పేరపల్ల పగిడి మారి గడిమున్కన్పల్లి సంబంధించిన రైతులు పాల్గొని తాసిల్దార్ గారి ముందు తమ యొక్క ఆవేదన వ్యక్తపరచడం జరిగింది కాబట్టి ప్రభుత్వం వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు కుటుంబాలని ఆదుకోవాలని రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరుతున్నారు రైతు ఆర్థికంగా బాగుంటేనే ఈ ప్రాంతం బాగుంటుంది రైతు ఇబ్బంది పడితే ఈ ప్రాంతం అధోగతి అవుతుంది రాత్రింబవళు కష్టపడి పంటలు పండించి నిరంతరంగా ఆహార ధాన్యాలు పండించిన రైతుల బాధలు పరిగణాలకు తీసుకొని వెంటనే మాఫీకి అనుమతి ఇవ్వాలని అదేవిధంగా ఈ ప్రాంత అడవి జంతువులను నిర్మూలించి ఈ ప్రాంతం నుండి తరలించాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది

# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన జువ్వడి కృష్ణారావు





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు ఇటీవలే రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహకరించాల్సిందిగా కృష్ణారావు నరేందర్ రెడ్డి ని కోరారుఎంపీ సానుకూలంగా స్పందించినట్లు జువ్వడి కృష్ణరావు పేర్కొన్నారు

# సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి




**నమస్తే భారత్ :-తొర్రూరు**

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని ఎస్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరాచారి పిలుపునిచ్చారు.తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రభాకర్ రావు పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఎస్టీయూ సంఘ ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు, స్థానికులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. హెచ్ ఎం జెల్ల లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుధాకరాచారి మాట్లాడుతూ.పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. ప్రభాకర్ రావు అంకితభావం గల ఉపాధ్యాయుడు అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించారని గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు, ప్రజలు.చిరకాలం.గుర్తుంచుకుం టారని.తెలిపారు.ఉపాధ్యాయుడు.పేద బిడ్డల అభ్యున్నతికి కృషి చేయాలని, ఆ కోవలోనే ప్రభాకర్ రావు అంకితభావంతో పనిచేశాడని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నోజు ప్రసాద్, మండల శాఖ బాధ్యులు శ్రీనివాస్ ప్రతినిధులు చంద్రమౌళి, సంపత్, హైమావతి, , భాగ్యలక్ష్మి , రజిత దేవీ, సీనియర్ ఉపాధ్యాయుడు బ్రహ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో చర్చ చేయాలి వనవాసి కళ్యాణ పరిషత్

**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసినా అసెంబ్లీ సమావేశంలో గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఆప్రాంతం నుండి ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు మాట్లాడవలసిన అవసరం ఉన్నదని ఆ ప్రాంత ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు మాట్లాడుతున్నారు

ఇక్కడి ప్రాంతంలోని విద్యార్థులకు, చదువుకున్న యువతకు, విద్యా ఉద్యోగ అవకాశాలు పూర్తిగా మోడు బారిన చెట్టుల, భవిష్యత్తు ఆగమే గోచరంగా కనిపిస్తున్నది. ఈ ప్రాంతంలోనే ప్రజలకు ప్రత్యేకమైనటువంటి రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి చర్చ జరగడం లేదు, వాటి అమలు చేసే ఆలోచన లేకుండానే ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తూ, ఇక్కడున్నటువంటి అపారమైన నిధి నిక్షేపాలను వాడుకుంటూ, తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు కానీ వారికి న్యాయంగా రాజ్యాంగపరమైన హక్కులు చట్టాలు ఎన్ని ఉన్నా గాని వాటిని అమలు చేయకపోతే ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళిలా అక్కడలాగనే కనిపిస్తుంది. ఈ ప్రాంతంలోని యువత తాము గెలిపించుకున్న ప్రజాప్రతినిధులు తమ యొక్క అభిష్టాలను నెరవేరుస్తారు అని కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు తప్ప ఫలితం మాత్రం శూన్యం గత ప్రభుత్వాలు, పరిపాలనలో ఉన్న ఈ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల గురించి చర్చ చేసిన సందర్భంగా దాఖలాలు అసెంబ్లీలో ఎక్కడ కూడా కనిపించకపోవడం ఎంతో శోషనియమైన ఏమైనా విషయం. ఈ ప్రాంత రాజ్యాంగాన్ని ఈ ప్రజలకు అనుకూలంగా అమలు చేయనప్పుడు ఇది ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని నిరుద్యోగ యువత వాళ్ళ తల్లిదండ్రులు ఆక్షేపిస్తున్నారు. ఈ ప్రాంతానికి సంబంధించిన ఉద్యోగ, ఉపాధి, వ్యవసాయం రంగాలలో అమలు చేయకదరిదాపుగా కొన్ని ఏళ్లు గడుస్తున్నాయి, ఇక్కడ ఉన్నటు వంటి హక్కులు చట్టాలు నిర్వీర్యమై నీరు కారిపోతున్నాయి అలాంటప్పుడు ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉండే ఐటీడీఏలు అలంకారప్రాయంగా మాత్రమే కనిపిస్తున్నాయి కానీ అక్కడ నుండి గతంలో జరిగిన వైభవ పరిపాలన నేడు కాన రావట్లేదని, అభివృద్ధి జరగట్లేదని, సమస్యల పరిష్కారం దొరకక ఈ ప్రాంతం నానా నరకయాతన అనుభవిస్తుంది దీనికి ముగింపు పలకవలసిన ఆవశ్యకతను ఎంతైనా ఉంది. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయవలసిన అవసరం ఉందని కోరుకుంటున్నారు. ఈ స్వయం ప్రతిపత్తి సంస్థల మీద పెట్టుకున్న ఆశలు సన్నగిల్లి అరాకొర బ్రతుకులతో జీవితాన్ని వెల్లతీస్తున్నారు. ప్రజాస్వామ్యం బ్రతికి ఉండాలి అంటే తప్పకుండా రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని కలిగించే చట్టాలను హక్కులను అమలు చేయవలసిన అవసరం ఉన్నది కాబట్టి ఈ ప్రాంతం గురించి తప్పకుండా అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. విద్యాభివృద్ధిలో ఆశించిన పురోగతి లేకపోవడం, ఆరోగ్య సదుపాయాలలో నూతన టెక్నాలజీ అమలు, ఆర్థిక అభివృద్ధి కోసం నూతన పథకాల రూపకల్పన, అడవి, వనరుల అభివృద్ధి, నిరుద్యోగుల ఉపాధి ఉద్యోగ కల్పన, ఐటిడిఏ ల సింగిల్ లయన్ అడ్మినిస్ట్రేషన్, 29 శాఖలలో రిజర్వేషన్ అమలు ఆపై ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం పలు అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉంది. అటవీ హక్కుల చట్టం దుర్వినియోగం, పైసా చట్ట నీరు కార్చడం, మొదలగు అంశాలపై అసెంబ్లీ సమావేశంలో స్పష్టత రావాలని ప్రజలు కోరుకుంటున్నారు



**డాక్టర్ మైపతి సంతోష్ కుమార్ వనవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా కార్యదర్శి**

# లైన్ మెన్ నిర్లక్ష్యం తో విద్యుత్ షాక్ తో వ్యక్తి కి తీవ్ర గాయాలు

**పాపన్నపేట, మార్చి 31:(నమస్తే భారత్ ప్రతినిధి)**

కొడుపాక లైన్ మెన్ విధులలో నిర్లక్ష్యం వహించడంతో ఓ అమాయకుడు విద్యుత్ షాక్ కు గురై విద్యుత్ స్తంభం పై నుండి కిందపడి తీవ్ర గాయాలు అయినట్లు మాజీ సర్పంచ్ భూమయ్య ఆరోపించారు.మంగళవారం గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి ఎల్సి తీసుకొని అమర్ అనే వ్యక్తి నీ విద్యుత్ స్తంభం ఎక్కించారని చెప్పారు. అయితే ఎల్సి ఇవ్వక ముందే సబ్స్టేషన్ లో ఓ వ్యక్తి విద్యుత్ సరఫరా కోసం లైన్ ఆన్ చేశాడన్నారు. దీంతో విద్యుత్ స్తంభం పై పనులు చేపడుతున్న అమర్ విద్యుత్ షాక్ కు గురై కింద పడడంతో తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. కాగా విధులు నిర్వర్తించాల్సిన జె ఎల్ ఎం గోపాల్ సక్రమంగా విధులు నిర్వర్తించకుండా .విధులకు హాజరు కాకుండా బినామీ ప్రయివేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకొని ప్రమాదకర పనులు చేయిస్తున్నాడని ఆరోపించారు. గతం లో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్స్టేషన్ లో కొంత మంది ప్రయివేటు వ్యక్తులతో మద్యం సేవిస్తున్నాడని ఆరోపించారు. మద్యం సేవించి విధులు చేపట్టడమే నేరమైతే ఎల్సి లు ఇవ్వడం, మరిచి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయడం సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని. వీధుల ను నిర్లక్ష్యం చేస్తున్న జే ఎల్ ఎం గోపాల్ పై విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

# షాద్ నగర్ చౌరస్తా విస్తరణకు రంగం సిద్ధం

**- షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**-చౌరస్తా ప్రాంగణాన్ని పరిశీలించిన హెచ్ఎండిఏ ఏఈ విశ్వతేజ**





**సమస్తే భారత్ షాద్ నగర్, మార్చి 31:**ఎంతోకాలంగా షాద్ నగర్ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న చౌరస్తా విస్తరణ కార్యక్రమం త్వరలోనే ప్రారంభం కానుందని మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ తెలిపారు.మంగళవారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాను హెచ్ఎండిఏ శాఖకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వతేజ సందర్శించి ప్రాంగణాన్ని పరిశీలించారు. విస్తరణ పనుల్లో భాగంగా పరిసర ప్రాంతాల పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, పెంటయ్య, కళ్యాణ్, దిలీప్, అలాగే నాయకులు ముబారక్ అలీ ఖాన్, సాదిక్, వీర్లపల్లి మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.చౌరస్తా విస్తరణ పనులు అన్ని అవసరాలకు అనుగుణంగా, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో పట్టణ అభివృద్ధికి ప్రజలు, వ్యాపారులు పూర్తి సహకారం అందిస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.త్వరలోనే పనులు ప్రారంభమవడంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, పట్టణ రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయని స్థానికులు భావిస్తున్నారు.

# కొందుర్గు పిహెచ్‌సీలో సంచలన స్కాం

**- జీతం తండ్రికి విధులు కుమారుడికి**

**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చి 31:**
ప్రభుత్వ సేవా నియమావళికి విరుద్ధంగా, కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరిపాలనా అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగి విధులకు గైర్హాజరై, అతని కుమారుడు అధికారిక పనులను నిర్వహిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.ప్రాక్సీ పాలన బహిర్గతంవివరాల ప్రకారం, రెవెన్యూ శాఖ (వీఆర్‌ఓ కేడర్) నుండి ఇటీవల బదిలీపై కొందుర్గు పిహెచ్‌సీలో జీడీ కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమితుడైన కిష్టయ్య తన విధులకు హాజరుకావడం లేదని సమాచారం. ఆయన స్థానంలో ఎటువంటి అధికారిక నియామకం లేని ఆయన కుమారుడు శివ అన్ని ప్రభుత్వ పనులను నిర్వహిస్తున్నాడు.శివ ప్రభుత్వ కంప్యూటర్లు వినియోగించడం, అధికారిక రికార్డులు యాక్సెస్ చేయడం, రోజువారీ పరిపాలనా పనులను నిర్వహించడం వంటి కార్యకలాపాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.వై వైద్యాధికారి వివాదాస్పద సమర్థనం.ఈ స్పష్టమైన నియమాల ఉల్లంఘనపై ప్రశ్నించగా, పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చినట్లు సమాచారం."కిష్టయ్యకు కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోవడం, మాకు ఆపరేటర్ అత్యవసరంగా అవసరం ఉండటంతో ఆయన




కుమారుడిని పని చేయనిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది.ఈ వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. బాధ్యత గల అధికారి ఇలాంటి అక్రమాన్ని సమర్థించడం పరిపాలనా వ్యవస్థపై అనుమానాలు కలిగిస్తోంది.తీవ్ర ఉల్లంఘనలు ప్రమాదాలు,ఈ ఘటన పలు చట్టపరమైన, నైతిక సమస్యలను లేవనెత్తుతోంది,డేటా భద్రతకు ముప్పు: అనధికారిక వ్యక్తి ప్రభుత్వ మరియు రోగుల సున్నితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడం తీవ్రమైన భద్రతాలోపం.బయోమెట్రిక్ మోసం,బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అయినప్పటికీ, కిష్టయ్య హాజరుగా ఎలా నమోదు అవుతున్నాడు? ఇది రికార్డుల మార్పిడి సూచిస్తోంది.బాధ్యత లోపం ఎలాంటి సాంకేతిక లోపం లేదా ఆర్థిక అక్రమం జరిగినా, కుమారుడిపై చర్యలు తీసుకోవడం సాధ్యం కాదు, ఎందుకంటే అతను ప్రభుత్వ ఉద్యోగి కాదు.ప్రజల్లో ఆగ్రహం చర్యల కోసం డిమాండ్ ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయం ఒక కుటుంబ వ్యాపారంలా నడుస్తుందా? మేము చెల్లించే పన్నులు అర్హత కలిగిన ఉద్యోగుల కోసం, ప్రాక్సీల కోసం కాదు" అని ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు.ఉన్నతాధికారుల మౌనం ప్రజల్లో మరింత అసంతృప్తిని కలిగిస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిజిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.తక్షణ విచారణకు పిలుపు ఈ నేపథ్యంలో ప్రజలు కోరుతున్న చర్యలు పిహెచ్‌సీ కార్యకలాపాలపై సమగ్ర విచారణవిధుల పట్ల నిర్లక్ష్యం చూపిన మెడికల్ ఆఫీసర్‌పై కఠిన చర్యలు అనధికారిక గైర్హాజరు, పదవి దుర్వినియోగంపై కిష్టయ్యపై శాఖాపరమైన చర్యలుతక్షణ చర్యలు తీసుకోకపోతే, ఇటువంటి ఘటనలు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారాలమ్మ పెట్రోల్ బంక్ వద్ద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు (పెట్రోల్ కొరకు) ప్రతిరోజు ఉదయం 8, గంటల లోపు

**టూ వీలర్స్ ఆటోలు మ్యాజిక్కులు లారీలు ట్రాక్టర్లు జీపులు జెసిపిలు టాటా మ్యాజిక్ లు తప్పని ఇబ్బందులు**

**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్**
స్థానికగ్రామ ప్రజలకు జాతరకు వచ్చే భక్తులకు ఉద్యోగస్తులకు వాహనాదారులకు పెట్రోల్ బంకు వద్ద చాలా లేటుగా ఓపెన్ చేస్తున్నారుఎందుకు ఆలస్యంగా ఓపెన్ చేస్తున్నారు అని అడుగుతే సమాధానము లేదు అహంకారంగా ఉంటున్నారు నిత్యం భక్తులు రోజు వస్తూ పోతూ ఉంటున్నారు భక్తులకు పెట్రోల్ లేక ఇబ్బంది పడుతున్నారు టూ వీలర్స్ లారీలు ఆటోలు జీపులు టాటా మ్యాజికులు చాలా వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు పెట్రోల్ గురించి వివిధ రకాలుగా ఆరోపణలు వస్తున్నాయి స్థానికంగా ఉండే ప్రజలు ఉదయం డ్యూటీకి పోయే వాళ్ళకు పెట్రోల్ లేక ఇబ్బంది పడుతున్నారు లోకల్ ప్రజలు పెట్రోల్ లేక ఇబ్బంది పడుతున్నారు పెట్రోల్ బంకు చుట్టూ ఉన్న గ్రామాలు తాడ్వాయి పెట్రోల్ బంకు గాని పసర పెట్రోల్ బంకు గాని గోవిందరావుపేట పెట్రోల్ బంకు గాని పోయి పెట్రోల్ కొరకు




పోయి పట్టుకుని వస్తున్నారు ప్రజలకు తప్పని బాధలు ఇది నిజం స్థానిక ప్రజలు జాతరకు వచ్చే భక్తులు ఆరోపణలు చేస్తున్నారు



# జూలూరుపాడు పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సదుపాయాలపై నిర్లక్ష్యం సహించబోము : జిల్లా కలెక్టర్ అంకిత్**

**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
జూలూరుపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఉ జూనియర్ కళాశాల, అలాగే పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులు, పరిపాలనా వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు. మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్, ఎనిమిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు తీసుకుంటున్న టిఫిన్, భోజన నాణ్యతపై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయాన్ని నిర్ధారించుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాన్ని చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. సిలబస్ పూర్తిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

డైనింగ్ హాల్, కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, బీట్‌రూట్ వంటి కూరగాయలు అందించకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు తప్పనిసరిగా నాణ్యమైన, తాజా కూరగాయలతో ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులు చేతులు శుభ్రపరచుకునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడంపై వివరణ కోరారు. పాఠశాలలో గ్యాస్ సదుపాయం, సిలిండర్ల లభ్యత, వంట సిబ్బంది సంఖ్య, నెలవారీ వ్యయాలపై వివరాలు తెలుసుకున్నారు. పనిచేయకుండా ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ వ్యయంతో మరమ్మతులు చేయవచ్చని ఉన్నప్పటికీ బయట నుంచి నీటి సరఫరా కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. అనవసర ఖర్చులను తగ్గించి నిర్వహణ నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం వినియోగించాలని సూచిస్తూ, ఒక వారం రోజుల్లో ఆర్.ఓ ప్లాంట్‌ను మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో సరుకుల సరఫరా విధానం, ఏఎన్ఎం అందుబాటు, రాత్రి డ్యూటీ సిబ్బంది వివరాలు, డ్యూటీ షెడ్యూల్, విద్యార్థుల టైమ్ టేబుల్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాలలో 166 మంది విద్యార్థులు, జూనియర్ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి ఏడవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు



తనిఖీ చేశారు. విద్యార్థులకు యూనిఫార్ములు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ డ్రెస్సులు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, అవి వినియోగంలో లేకపోతే ఎందుకు ఉంచారో ప్రశ్నించారు. కేవలం అలంకారంగా ఉంచడానికేనా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేదా అవసరం లేకపోతే తొలగించాలని



సుభద్ర తెలిపారు. భోజనశాల, కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను పరీక్షించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించిన సమయంలో దుర్వాసన రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన కూరగాయలను వెంటనే తొలగించాలని ఆదేశిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వంటకు నాణ్యమైన, తాజా కూరగాయలనే వినియోగించాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న బియ్యం తదితర సరుకులను పరిశీలించి వాటి నాణ్యతపై విచారణ చేశారు. ఆర్.ఓ ప్లాంట్‌ను పరిశీలించి తాగునీటి సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... "విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం తప్పనిసరిగా అందించాలి. పాఠశాలల్లో శుభ్రమైన త్రాగునీరు, పరిశుభ్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదు. పనిచేయని ఆర్.ఓ ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాలను అలాగే ఉంచడం సరైంది కాదు. ఇవి అలంకారానికి కాదు... వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి లేదా తొలగించాలి. అనవసర ఖర్చులను తగ్గించి విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధికి నిధులు వినియోగించాలి. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని స్పష్టం చేశారు. ఇతనికిలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం మిషన్ భగీరథ ట్యాంకులను పరిశీలించిన డీఈ పల్లవి



**పాపన్నపేట, మార్చి 31: (నమస్తే భారత్ ప్రతినిధి)**
పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం పనితీరును తెలుసుకునేందుకు మిషన్ భగీరథ డిఈ పల్లవి మంగళవారం రోజు పరిశీలించారు.పాపన్నపేట మండలం పరిధిలోని అన్నారం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు.ఈసందర్భంగా గ్రామంలోని మిషన్ భగీరథ ట్యాంకులను పరిశీలించి నీటి సరఫరా పరిస్థితిని సమీక్షించారు.ట్యాంకులకు వచ్చే నీటి ప్రవాహం, నిల్వ స్థాయిపంపింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించారు.నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారు.విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని,ప్రజలకు సమయానికి తాగునీరు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ట్యాంకుల పరిస్థితి, నీటి సరఫరా,ఎదురవుతున్న సమస్యలపై గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్థానికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి నీటి సరఫరా పరిస్థితిపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట రాణి సుధీర్,ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభల నిర్వహణ -- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**నమస్తే భరత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
రాష్ట్రంలో ప్రజాపాలన ప్రతిబింబించే విధంగా గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ ఒకే విధానంలో ఉండాలని, గ్రామ సభలకు వార్డు సభ్యుల నుండి ఎంపీ, ఎమ్మెల్యేల వరకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశంతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి





వినిపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి పథకాల లబ్ధిదారులను గ్రామసభలో మాట్లాడేలా చేయాలని తెలిపారు .జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, పాలు, రాగి జావా పంపిణీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, సాంస్కృతిక శాఖ కళాకారుల ద్వారా పథకాలపై అవగాహన పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

సీఎస్ కే. రామకృష్ణా రావు మాట్లాడుతూలి మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి జిల్లాలో గ్రామసభల నిర్వహణపై నివేదికలు అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున గ్రామసభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రామ సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలని సూచించారు. మున్సిపాలిటీ వార్డుల్లో కూడా ఇలాంటి సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రతిపాదించిన పథకాల మార్గదర్శకాలను కూడా ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలిగ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి వారి నుంచి అవసరమైన సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. జిల్లా, డివిజన్, మండలం, గ్రామస్థాయి వరకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో చేపట్టిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సభలను నిర్వహించి ప్రజలకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ముందస్తు షెడ్యూల్ సిద్ధం చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు .గ్రామసభల్లో లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించి, జాబితాలను ప్రజలకు చదివి వినిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జేడ్పిసిఈఓ నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారిబాబురావు, వైద్య శాఖ అధికారులు తుకారాం రాథోడ్, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, డి పి ఓ సుధీర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో దారుణం.. తెలంగాణకు చెందిన దంపతుల ఆత్మహత్య

బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులో విషాదం జరిగింది. తెలంగాణకు చెందిన యువ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముందుగా భర్త గదిలో ఆత్మహత్య చేసుకోగా, ఇది తెలిసిన భార్య వెంటనే బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని సిద్ధిపేట ప్రాంతానికి చెందిన భానుచందర్ రెడ్డి (32), అతడి భార్య బీబీ షాజియా సిరాజ్ (31) ఇద్దరూ కలిసి బెంగళూరులోని కోతనూర్ ఏరియాలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. వీరిద్దరూ వృత్తిపరంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే. వీరి పెళ్లై తొమ్మిది సంవత్సరాలు అవుతోంది. మొదట ఇద్దరూ లివ్ ఇన్ రిలేషన్‌లో ఉండి, ఆ తర్వాత కొంతకాలానికి పెళ్లి చేసుకున్నారు. అయితే, పెళ్లైనప్పటి నుంచి వీరిద్దరి మధ్యా విబేధాలు తలెత్తాయి. దీంతో తరచూ గొడవపడేవారు. ఈ క్రమంలో సోమవారం భానుచందర్



రెడ్డి తన గదిలోపల తలుపు పెట్టుకుని, ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సాజియా సిరాజ్ ఎంత పిలిచినా లోపలి నుంచి స్పందన రాలేదు. దీంతో ఆమె సెక్యూరిటీతోపాటు చుట్టుపక్కల వాళ్లను పిలిచింది. వారు వచ్చి తలుపు బద్దలుకొట్టి చూసేసరికి భానుచందర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది చూసి దిగ్భ్రాంతికి గురైన భార్య సాజియా వెంటనే అదే అపార్ట్‌మెంట్ 17వ అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె అక్కడికక్కడే మరణించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు జరుపుతున్నారు. వీరి మృతికి వైవాహిక కలహాలతోపాటు భాను చందర్ రెడ్డి అనారోగ్యం కూడా ఒక కారణం అయ్యుండొచ్చని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. పూర్తి విచారణ అనంతరం అసలు విషయాలు తెలిసే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

హుజూరాబాద్ :హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశా రు. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జా తర వద్ద జరిగిన గొడవకు సంబంధించిన కేసు లో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్‌లోని సీఐడీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీ సులిచ్చారు. బీఎన్ఎస్-ఎస్ సెక్షన్ 35(3) ప్రకా రం ఈ నోటీసులు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర వద్ద జరిగిన గొడవలో కరీం నగర్ కమిషనర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశా రని అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో న మోదైన క్రైం.నం. 30/2026 కేసును రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐడీకి అప్పగించింది. ఈ



క్రమ ంలో ఈ కేసు సీఐడీ దర్యాప్తు ప్రారం భించింది. ఇందులో భాగంగానే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులిచ్చింది. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులను అడ్డుకోవడంతో పాటు, రహదారిపై అనధికారికంగా గుమిగూడి ట్రాఫిక్‌కు అం తరాయం తెలిపారు.

# కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా.. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్



హైదరాబాద్, మార్చి 31: తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అని రుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయ కులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైద రాబా ద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లా డుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయ ారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇప ్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సంద ర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివ ర్ణించారు. ఈ సందర్భంగా సినీతారలపై అనిరు ధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించుకోవాలని ఆ యన సూచించారు. వారిపైనే అధికంగా డ్రగ్స్ ర్యూమర్స్ ఉన్నాయని గుర్తుచేశారు. కానీ రాజకీయ నాయకులపై

ఈ పుకార్లు తక్కు వేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించు కోవాలంటూ సినీనటులకు సూచి ంచారు.

# పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు కృష్ణా జలాలే శరణ్యం

: నిరంజన్ రెడ్డి


హైదరాబాద్ : సాగునీటి రంగంలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్. కేసీఆర్ నాయకత్వంలో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. తెలంగాణ నీటిని ఆంధ్రాకు వదిలిపెట్టి రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటున్నాడని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో తాత్కాలిక ఒప్పందంలో కృష్ణా జలాల్లో కేంద్రం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రా వ్యవహరిస్తున్నది. రాష్ట్ర వార్తలుఎలాంటి ఇండెంట్లు లేకుండా ఆంధ్రాకు నీటిని తరలి స్తున్నా తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని మండ పడ్డారు. గత రెండేళ్లలో ఏపీ అతి ఎక్కువగా నీళ్లను తరలిస్తే, తెలంగాణ అతి తక్కువగా వాడుకున్నది. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుకు ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. నల్లగొండ, పాలమూరు జిల్లాలో పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయి. నోటికాడికి వచ్చే బుక్క నేలపా



లవుతుంది. రైతుల కష్టార్జితం నాశనం అవుతుం ది.సర్కార్ నడుపుతున్నారా సర్కస్ నడుపుతారా ? అని ప్రశ్ని ంచారు. కేంద్రం పరిధిలో ఉన్న కేఆర్ఎంబీ తెలంగాణకు చేస్తున్న అన్యాయం గురించి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కనాడు కూడా ఎందుకు ప్రశ్నించరు తెలం గాణకు సాగునీటిలో జరుగుతున్న అన్యాయం మీద ఒక్కనాడు ఎందుకు అడగరన్నారు. ఏపీ ప్రభుత్వం ఇంటర్ బేసిన్ ట్రాన్స్ ఫర్ కు వ్యతిరేకంగా కృష్ణా బేసిన్ లో లేని హంద్రి నీవా, పెన్నా బేసిన్ , గాలేరు నగరి కి తరలిస్తున్నది. ఇప్పుడు బనకచర్లతో ముందుకు గోదావరి జలాలు కృష్ణాకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఏడాది దాదాపు 45 రోజులు ఆలస్యంగా ఎత్తిపోతల పంపులు ప్రారంభించారన్నారు. ఈ ఏడాది అత్యధికంగా కృష్ణా నదికి వరదలు వచ్చాయి . సాగునీరు ఎత్తిపోసుకోకపోవడమే కాకుండా.. ఏపీ జలదోపిడీని నిరోధించలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాల ముందే హెచ్చరించినా ఈ ప్రభుత్వం మేలు కోలేదు. సాగునీటి దోపిడీని అడ్డుకోకుండా ఇప్పుడు పంటలు ఎండిపోయేటప్పుడు శ్రీశైలం వద్ద తీరిగ్గా ధర్నా చేస్తున్నారని అన్నారు. నీళ్లు మలుపుకునుడు చేతగాక, వెళ్లిపోయిన నీళ్ల కోసం శ్రీశైలం డ్యాం వద్ద ధర్నా చేస్తున్నారు. మీకు దమ్ముంటే, మీకు ప్రజలు, రైతుల ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే, మీకు పదవీలాలస లేకుంటే మిగిలిపోయిన పాలమూరు పనులు చేపట్టాలని రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని సవాల్ విసిరారు. కేఎల్ఐ ఎత్తిపోతలను సక్రమంగా వాడితే 5 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. రిపేరులో ఉన్న రెండు పంపుల పెట్టారు.

# సర్పదాహం తీర్చిన వైనం ఆలయంలో అద్భుతం..

రాజన్న సిరిసిల్ల ,వేములవాడ :రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడలో వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిస రాల్లో గత కొన్ని రోజు లుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు భక్తు లను, ఆల య సిబ్బందిని ఉలిక్కిపడేలా చేసు_్తన్నాయి. శివుని ఆభరణంగా పూజలందుకునే నాగు పాములు సాక్షాత్తూ ఆ రాజన్న ఆలయ ప్రా ంగణంలోనే వరుసగా ప్రత్యక్షం కావడంతో అటు ఆధ్యాత్మికత, ఇటు భయాందోళనలు కల గలిసిన వాతావరణం నెలకొంది. నిర్మాణ ప్రాంతంలో భారీ నాగుపాము కలకలందక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం ఒక భారీ నాగుపాము ప్రత్యక్షమైంది. సుమారు 7 అడుగుల పొడవున్న ఈ సర్పం నిర్మాణ సామాగ్రి మధ్యలో తిరుగుతుండటాన్ని గమనించిన కార్మికులు, భద్రతా సిబ్బంది ఒక్కసారిగా పరుగులు తీ శారు. ఆలయ పరిసరాల్లో ఎస్పీఎఫ్ సిబ్బంది విధుల్లో ఉన్న సమయంలోనే ఈ సంఘటన జరగడంతో అక్కడ కాసేపు గందరగోళం నెల కొంది. స్నేక్ క్యాచర్ సాహసం.. దాహార్తి తీర్చిన వైనంవిషయం తెలుసుకున్న వెంటనే స్థానిక స్నేక్ క్యాచర్ జగదీష్ అక్కడికి చేరుకున్నారు. అత్యంత చాకచక్యంగా ఆ 7 అడుగుల భారీ నాగుపామును పట్టుకుని సురక్షిత ప్రాంతానికి తరలించారు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తి కరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఎండలు మండిపోతుండటంతో, ఆ పాము దప్పికతో అల్లాడిపోతుండటాన్ని జగదీష్ గమని ంచారు. మానవత్వంతో ఆయన ఆ పాముకు



నీళ్లు తాగించి, దాని దప్పిక తీర్చారు. అనంతరం ఆ నాగుపామును జనసంచారం లేని అటవీ మైదాన ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టారు. వణికిపోతున్న ఆలయ ఉద్యో గులుకేవలం నూతన నిర్మాణ ప్రాంతంలోనే కాకుండా, యాత్రికులు బస చేసే ధర్మశాలలు, ఇతర కార్యాలయాల వద్ద కూడా తరచూ పాములు కనిపిస్తుండటం సిబ్బందిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. "ఏ క్షణంలో ఎక్కడి నుండి పాము వస్తుందో తెలియడం లేదు.

# జోరుగా కల్తీ వంట నూనె దందా.. భోజన ప్రియుల్లో ఆందోళన

హైదరాబాద్, మార్చి 31: హైదరాబాద్‌లో కల్తీ వంట నూనె దందా తీవ్ర కలకలం రేపుతోంది. హైటెక్ సిటీలో కల్తీ వంట నూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారం వెలుగులోకి వచ్చింది. హోటళ్లలో వాడిన వంటనూనెను కిలోకు రూ.20కు సేకరిస్తున్న ముఠా... దాన్ని వీధి వ్యాపారులకు రూ.70కు అమ్ముతున్నట్లు బయటపడింది. లాభాల కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ముఠా గుట్టు బయటపడింది. నాచారం ప్రాంతంలో శుద్ధి పేరుతో మళ్లీ ప్యాకెట్లలో నింపుతూ దందా చేస్తోంది ముఠా. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన మాదాపూర్ పోలీసులు... కల్తీ నూనె సేకరిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేశారు. మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని రెస్టారెంట్ల నుంచి వాడిన నూనెను



సేకరించి.. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఆటోలో వందల లీటర్లు తరలిస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 20 డబ్బాల్లో కల్తీ నూనెను గుర్తించారు. నిందితులు పత్రాలు చూపించలేక తప్పించుకునే ప్రయత్నం చేశారు. చివరకు వీధి వ్యాపారులకు కల్తీ వంట నూనెను అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు



కరీంనగర్, మార్చి 31: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా హుజు రాబా ద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హుజురాబాద్‌లో నమోదైన కేసును ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేసింది. ఈ కేసుపై సీఐడీ అధికారుల దర్యాప్తు కొనసా గుతోంది. ఇందులో భాగంగానే బీఆ ర్ఎస్ ఎమ్మెల్యేకు నోటీసులు ఇచ్చిన సీఐడీ.. ఏప్రిల్ 4న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో ఉన్న సీఐడీ కార్యా లయంలో విచారణకు హాజర ుకావాల్సిందిగా స్పష్టంగా పేర్కొంది.

# ఇంటర్ మూల్యాంకనం పూర్తి, ఫలితాల డేట్ ఫిక్స్ ఏపీ.. తెలంగాణలో

హైదరాబాద్:ఇంటర్ ఫలితాల పై బిగ్ అప్డేట్. ఇంటర్ ఫలితాలను గతం కంటే వేగంగా.. ఈ సారి ముందుగానే వెల్లడించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే నిర్దేశించిన గడువు మేరకు పరీక్షా పత్రాల వాల్యుయేషన్ పూర్తి చేసారు. ఫలితాల క్రోడీకరణ పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఫలితాల విడుదలకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేస్తుంది. ఇందుకు సంబంధించి ఏపీ, తెలంగాణ లో ఇంటర్ ఫలితాల విడుదల తేదీల పైన ఒక నిర్ణయానికి వచ్చారు.
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాల విడుదల ముహూర్తం పైన స్పష్టత వచ్చింది. ఇప్పటికే తెలంగాణలో పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. ఏప్రిల్ రెండో వారంలో ఇంటర్ ఫలితాలు విడుదల



చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 8, 10, 12 తేదీల్లో ఏదో ఒక రోజున ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది. ఆయా తేదీల్లో ఫలితాల వెల్లడికి ప్రభుత్వ అనుమతి కోరారు. నిజానికి, తొలుత ఏప్రిల్ 6న ఫలితాలు విడుదల చేయాలని అధికారులు భావించారు. అయితే, వాల్యుయేషన్ పూర్తి చేయటంతో పాటుగా ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పూర్తిగా సమాయత్తం అయిన తరువాత రెండో వారంలో ఫలితాల వెల్లడి దిశగా నిర్ణయం తీసు కున్నారు. ఇక, ఏపీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్చి 21 నుంచి మూల్యాంకనం మొదలైంది. ఈ మూల్యాంకనం ప్రక్రియ ఏప్రిల్ 14లోగా పూర్తి చేయాలని భావిస్తు న్నారు. ఏపీలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ 21వ తేదీ లోగా ప్రకటించాలనే ఆలోచనతో ఉన్నా రు. రాష్ట్ రవ్యాప్తంగా 25 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మూల్యాంకనం కేంద్రాల్లో ఒక్కో లెక్చరర్‌కు ఉదయం 15, మధ్యాహ్నం 15 జవాబు పత్రాలను మూల్యాంకనానికి ఇస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి తిరిగి జూనియర్ కాలేజీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మే 31 నాటికే సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను కూడా పూర్తి చేయాలని ఈ రెండు రాష్ట్రాల బోర్డులు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రెండు రాష్ట్రాల ఇంటర్ బోర్డు అధికారులు ఫలితాల ప్రకటనలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఈమేరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సింగిల్ సబ్జెక్టు ఫెయిలైన వారితోపాటు ఒక్కో సబ్జెక్టులో కొన్ని జవాబుపత్రాలను ర్యాండమ్‌గా రీ-వెరిఫికేషన్ చేయించనున్నారు. ఆ తర్వాత సీజీజీలో ట్రయల్స్ నిర్వహించి అంతా సవ్యంగా ఉంటేనే ఫలితాలు విడుదల చేస్తారు. ఇక ఇంటర్మీడియట్ 2026-27 విద్యాసంవత్సరం జూన్ 1 నుంచి ప్రారంభంకానుంది. ఈ విద్యా సంవత్సరంలో కాలేజీలకు మొత్తం 224 పనిదినాలు ఉండనున్నాయి.

# హైదరాబాద్‌లో దివంగత మాజీ సీఎం జయలలిత భవనం సీజ్

హైదరాబాద్:హైదరాబాద్ లో ఉన్న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన భవనాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీజ్ చేశారు. హైదరాబాద్లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జయలలిత భవనానికి 2017 నుంచి ఆస్తిపన్ను చెల్లించలేదని అధికారులు సీజ్ చేశారు. యూసఫ్ గూడా జిహెచ్ఎంసి సర్కిల్ 38 పరిధిలో ఉన్న ఈ భవనానికి 2017 నుంచి ఆస్తి పన్ను బకాయిలు పెండింగ్లో ఉన్నాయి. హైదరాబాద్ లో జయలలిత భవనాన్ని సీజ్ చేసిన జీహెచ్ఎంసీ
ఈ కారణంగా బకాయిల వసూళ్లలో భాగంగా, బకాయిలు చెల్లించని వారి భవనాలను సీజ్ చేస్తున్నట్టు తెలిపిన అధికారులు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన భవనాన్ని కూడా సీజ్ చేశారు. నేడు దీనికి సంబంధించిన సీజింగ్ ప్రక్రియ కొనసాగింది. జయలలిత పేరుతో రిజిస్టర్ అయిన ఈ జి ప్లస్ ఫోర్ భవనం ఇంటి నెంబర్ ( పి టి ఐ ఎన్ నెంబర్ 1100 833 474.ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలని నోటీసులుఈ ఆస్తికి సంబంధించి 2017 నుంచి ఆస్తి పన్ను చెల్లించకపోవడంతో వన్ టైం సెటిల్మెంట్ కింద రాయితీ ఇస్తావ ంన్నారు. రాయితీ పోగా 82 లక్షల 9182 రూ పాయల బకాయిలు ఉన్నాయని, వాటిని చెల్లిం చాలని జిహెచ్ఎంసి అధికారులు సూచించారు. ఇప్పటివరకు పన్ను చెల్లించక పోవడంతో, నోటీసులు జారీ చేసినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో అధికా రులు భవనాన్ని సీజ్ చేశారు.
బకాయిలు చెల్లించని జయలలిత బంధువు లుగతంలో వాణిజ్య భవనంగా పన్ను విధించిన ఈ ప్రాపర్టీని 2017 నుంచి నివాస



అవసరాలకు వాడుకుంటున్నాం అని దీనిని రెసిడెన్షియల్ గా మార్చాలని జయలలిత మేనల్లుడు చెన్నైకి చెందిన దీపక్ జయ కుమార్ గతంలో జిహెచ్ఎంసి అధికారులను కోరారు. అయితే ఈ సంవత్సరం ఫిబ్రవరిలో డిప్యూటీ కమిషనర్ బకాయిలు చెల్లించాలని నోటీస్ లు ఇచ్చారు. అయినప్పటికీ ఇప్పటివరకు బకాయిలు చెల్లించలేదు.
ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో వన్ టైం సెటిల్మెంట్ అమలు చేస్తున్నారు. ఈ పథకానికి మార్చి 31వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి మళ్లీ నిబంధనలు మారుతాయి. అప్పటినుంచి ఆస్తి పన్ను కట్టని వారు ఆస్తి పన్ను పైన వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది.
బకాయిలు చెల్లించని వారి ఆస్తులు సీజ్
ఈరోజే ఆస్తి పన్ను చెల్లింపు కి చివరి రోజు కావడంతో ఎవరైతే బకాయిలు చెల్లించలేదో వారి ఆస్తులను సీజ్ చేస్తున్నారు. ప్రజలు తమ ఆస్తి పన్నును జిహెచ్ఎంసి వెబ్సైట్, మై క్యూర్ యాప్, మీసేవ కేంద్రాలు లేదా జిహెచ్ఎంసి సిబ్బంది ద్వారా డిజిటల్
పద్ధతిలో చెల్లించాలని
అధికారులు సూచిస్తున్నారు.

# కూకట్‌పల్లిలో దారుణం.. కన్న తల్లే..



హైదరాబాద్, మార్చి 31: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సదరు మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది.
కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

# తుంగభద్ర డ్యామ్ గేట్ల పనులను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి, మార్చి 31:** తుంగభద్ర డ్యామ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గేట్లను మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఈరోజు(మంగళవారం) పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు మంత్రి ఫోన్ చేశారు. డ్యాం సైట్ నుంచే కొత్త గేట్లు అమర్చేందుకు జరుగుతున్న పనులను సీఎంకు ఆర్థిక మంత్రి వివరించారు. గేట్ల బిగింపు ప్రక్రియ పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని మంత్రి పయ్యావులను సీఎం అడిగారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి తుంగభద్ర గేట్ల బిగింపు పనులు పూర్తి కానున్నట్టు మంత్రి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో కర్ణాటక ప్రభుత్వం కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని సీఎంకు పయ్యావుల కేశవ్ వివరించారు. గేట్ల బిగింపు పనులు పూర్తైతే కర్నూలు, అనంతపురం జిల్లాకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. సీమ జిల్లాలకు మేలు



కలిగేలా తుంగభద్ర గేట్ల బిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించినందుకు సీఎంకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు. తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేతో ముట్టుకుంటే విరిగిపో తున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు. రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చు తున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు.

# సిమెంట్- స్టీల్ ధరలు భారీగా పెంపు, ఇక నుంచి

**అమరావతి, మార్చి 31:** ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి చేదు వార్త. నిర్మాణ రంగ సామాగ్రి ధరలు భారీగా పెంచే ందుకు రంగం సిద్ధమైంది. పశ్చిమా సియాలో కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ జ్వాలలు ఇప్పుడు నిర్మాణ రంగాన్ని తాకను న్నాయి. సిమెంట్.. స్టీల్ ధరలు భారీగా పెంచేం దుకు కంపెనీలు సిద్దం అయ్యాయి. కొత్త ఆర్థిక సంవత్సరం వేళ అధికారిక ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నిర్ణయం ఇప్పుడు సామాన్యులకు భారంగా మారనుంది.సిమెంట్.. స్టీల్ ధరలు భారీగా పెంచేందుకు రంగం సిద్దం చేసారు. అధికారిక ప్రకటన మాత్రమే మిగిలి ఉంది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనితో ఏపీ, తెలంగాణలో సిమెంట్ బస్తా ధర రూ.50 పెరగనున్నట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఈ ధరల పెరుగుదల వచ్చే వారం నుంచే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో సిమెంట్ బస్తా ధర రూ.280-320 మధ్య ఉండగా, ఈ పెంపుదల తర్వాత రూ.320-370కి చేరనుంది. సిమెంట్



కంపెనీలు ఉపయోగించే పెట్రోలియం కోక్ ధర 130 డాలర్ల నుంచి 165 డాలర్లకు చేరడం, ఇండస్ట్రియల్ డీజిల్ రేటు రూ.23.75 పెరగడం వంటి కారణాల వల్ల ఈ ధరల పెరుగుదల చోటుచేసుకుంది.యుద్ధ ప్రభా వంతో ధరల పెంపుఅదే విధంగా స్టీల్ ధరలు భారీ పెరుగుతున్నాయి. స్టీల్ టన్ను రూ 2 వేల వరకు పెరిగే ఛాన్స్ ఉంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు మరియు ఇంధన ధరలు ఆకాశాన్నంటుతు ండటంతో, దేశీయంగా సిమెంట్ ధరలు పెంచాల్సి వస్తుందని కంపెనీ లు చెబుతున్నాయి. గత 15 రోజుల్లోనే అంత ర్జాతీయ మార్కెట్లో ముడి మోపింది.

# రాష్ట ప్రజల శాశ్వత రాజధానిగా అమరావతి: టీడీపీ ఎంపీలు

**న్యూఢిల్లీ, మార్చి 31:** రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. సోమవారం న్యూఢిల్లీలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి



వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు.వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు క్లారిటీ లేదని విమర్శించారు. ఎక్కడ ఏం మాట్లాడతారో వారికే తెలియదని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెపారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబె ట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్ ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు.లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పల నాయుడు వివరించారు.అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు.

# ధైర్యంగా ఉండండి.. అండగా ఉంటాం.. చల్లపల్లి బాధితులతో మంత్రి

**అమరావతి, మార్చి 31:** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో బాణసంచా ప్రమాద బాధితులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలవడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని డాక్టర్లకు సూచించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు.దీపావళి సమయంలో అక్రమ వ్యాపారం చేసిన వారి వద్ద స్వాధీనం చేసుకున్న టపాసులను తరలిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని మంత్రి తెలిపారు.



ముగ్గురు కూడా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందుతోందన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# ప్రబలిన డయేరియా.. వారం రోజులు మాంసం విక్రయాలపై నిషేధం



**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 31:** నందిగామ మున్సిపాలిటీ పరిధిలో వారం రోజుల పాటు మాంసం విక్రయాలు నిలిచిపోనున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతుండటంతో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించారు. నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని హోటల్స్, చికెన్ షాపులు, కర్రీ పాయింట్లలో మాంసం విక్రయాలపై నిషేధం విధించారు. కోడి, మేక, గొర్రె, చేపల అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ఏప్రిల్ 8 వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ అధికారులు స్పష్టం చేశారు. నందిగామలో డయేరియా కారణంగా జ్వరాలు, విరేచనాలతో చాలా మంది ఆస్పత్రిలో చేరారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఈ టోల్ ప్లాజాల్లో ఫీజుల తగ్గింపు కొత్త ధరలు, వీటికే వర్తింపు


**అమరావతి, మార్చి 31:** టోల్ ప్లాజా ఫీజుల్లో తెలుగు రాష్ట్రాల ప్రయాణీకులకు ఊరట లభించింది. పలు టోల్ ప్లాజాల్లో ఫీజు లను తగ్గిస్తూ నిర్ణయం తీసు కున్నారు. కోల్ కతా - చెన్నై హైవే పై గుంటూరు జిల్లా ఖాజా వద్ద ఉన్న టోల్ ప్లాజాలో ఈ అర్ధరాత్రి నుంచి ఫీజులు తగ్గను న్నాయి. కాజా నుంచి చిన్నవుట్ పల్లి వరకు నిర్మించిన బైపాస్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావటంతో ఈ టోల్ ప్లాజాలో ఫీజులు తగ్గిస్తు న్నారు. ఈ మేరకు తాజా అధికారులు నిర్ణయం తీసుకున్నారు.టోల్ ప్లాజా ఫీజుల విషయంలో తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు రాష్ట్రాల ప్రజలకు వెసులుబాటుగా మారనుంది. కాజా నుంచి పెదవుట్ పల్లి బైపాస్ పూర్తిగా అందు బాటులోకి వచ్చింది. దీంతో, కాజా టోల్ ప్లాజా ఫీజు తగ్గించారు. బైపాస్ లో వెంకటపాలెం వద్ద ఉన్న టోల్ ప్లాజాకు కాజా టోల్ ప్లాజాకు మధ్య దూరం 15 కిలో మీటర్లు మాత్రమే ఉంది. అదే విధంగా గుంటూరు - ఏలూరు మధ్య రాకపోకలు సాగించే వాహ నాలు బైపాస్ లో వెళు న్నాయి. అయితే, గుంటూరు - విజయవాడ మధ్య రాకపోకలు సాగి ంచే వాహనాలు కాజా టోల్ ప్లాజా దాటిన తరు వాత తాడేపల్లి, వారధి మీదుగా వాహనాలు వెళ్తాయి. ఇందులో కాజా టోల్ ప్లాజా దాటాక మంగళగిరి, తాడేపల్లి, వారధి ఈ మార్గం మొత్తం ఇక పై చీస పరిధిలోకి రాదు. దీంతో.. ఈ మార్గంలో టోల్ పనులు చేయకూడదు. వీటిని పరిగణలోకి తీసుకొని కాజా టోల్ పా ్లజాలో ఫీజులు తగ్గిస్తున్నారు.కమర్షియల్ కారుకు ప్రస్తుతం రూ 170 ఉండగా.. ఇక పైన రూ 120 వసూలు చేస్తారు. ఇతర వాహనాల ఫీజులు కూడా తగ్గిస్తున్నారు. అటు ఏలూరు వైపు ఉన్న పొట్టిపాడు టోల్ ప్లాజాలో ఈ రోజు అర్ధరాత్రి నుంచి టోల్ వసూళ్లు శాశ్వతంగా నిలిపి




వేయనున్నారు. దాని తరువాత కలపర్రు టోల్ ప్లాజా మాత్రమే కొనసాగుతుంది. ఇక పై గుంటూరు - ఏలూరు మధ్య కాజా, వెంకటపాలెం, వెదురుపావులూరు, కలపర్రు టోల్ ప్లాజాలు కొనసాగుతాయి. అదే విధంగా హైదరాబాద్- విజయవాడ నేషనల్ హైవే 65పై టోల్ రుసుములు స్వల్పంగా తగ్గనున్నాయి. ఏప్రిల్ ఒకటి నుంచి (మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచి) ఈ కొత్త రుసుములు అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు.

# ఒంటిమిట్టలో ఘనంగా కోదండరాముని బ్రహ్మోత్సవాలు..

**కడప, మార్చి 31:** ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. ఈరోజు(మంగళవారం) ఉదయం మోహిని అలంకారంలో కోదండ రాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహిం చనున్నారు.రేపు(ఏప్రిల్ 1) రాత్రి అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం



జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పి ంచనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంక రించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు,

పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

# తిరుపతిలో ఎయిర్ పోర్టును తలదన్నేలా..

**తిరుపతి:** తిరుపతి రైల్వే స్టేషన్.. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కోట్లాది మందికి చిరపరిచితం. తిరుపతి, తిరుమల యాత్రికులకు ప్రధాన రవాణా కేంద్రంగా సేవలు అందిస్తోంది. పర్యావరణ హితమైన ఈ స్టేషన్‌కు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి 'గోల్డ్ రేటింగ్' లభించింది. తిరుపతి నగర పరిధిలో తిరుచానూరు, రేణిగుంట జంక్షన్, తిరుపతి వెస్ట్ హాల్ట్, చంద్రగిరి వంటి ఇతర రైల్వే స్టేషన్లు కూడా ఉన్నాయి.గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలో తిరుపతి రైల్వే స్టేషన్‌ను ఏ1 కేటగిరీగా వర్గీకరించారు. భారతీయ రైల్వేలలో అత్యధిక టిక్కెట్ బుకింగ్‌లు జరిగే స్టేషన్లలో ఇదీ ఒకటి. వందే భారత్ సహా అన్ని రకాల ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తోన్నాయి. ఇప్పటివరకు కనెక్టివిటీ లేని నగరాలకూ రైళ్లు రాకపోకలు సాగిస్తోన్నాయి. పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలు, రైళ్లు, ప్లాట్ ఫామ్‌ల సంఖ్యకు అనుగుణంగా దీన్ని



మరింత విస్తరింపజేస్తోంది కేంద్ర ప్రభుత్వం. దీన్ని ఆధునికీకరిస్తోంది.అంతర్జాతీయ విమానాశ్రయంలో తరహాలో తిరుపతి రైల్వే స్టేషన్ ను తీర్చిదిద్దుతోంది. దీనికి సంబ ంధించిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. 400 కోట్ల రూపాయల వ్యయంతో స్టేషన్‌లో పలు సౌకర్యాల అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్లాట్‌ఫామ్స్, 1,200 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో 210 మంది కూర్చునే సామర్థ్యంతో కొత్త వెయిటింగ్ హాల్‌ను నిర్మించారు. ఈ ఆధునీకరణలో భాగంగా హై-స్పీడ్ వై-ఫై, ఎల్ఈడీ టీవీ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.ప్లాట్‌ఫారం 1పై 100 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్లోక్‌రూమ్‌ను ఏర్పాటు చేసి, ప్రయాణీకుల సామాను భద్రపరచడానికి సుమారు 50 స్టీల్ రాక్‌లను అమర్చారు. బుకింగ్ కార్యాలయం, అనౌన్స్‌మెంట్ వ్యవస్థ, డిస్‌ప్లే బోర్డు ప్రాంతాలను పునరుద్ధరించారు. ప్లాట్‌ఫారం 1లో సుమారు 350 చదరపు మీటర్లకు పైగా ప్రీమియం లాంజ్‌ను నిర్మించారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించే దిశగా ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక టాయిలెట్లు, విశాలమైన ఎయిర్ కాన్‌కోర్స్, టికెట్, సహాయక బూత్‌లు, సులభ ప్రవేశానికి వీలుగా ర్యాంపులు వంటి పలు ముఖ్యమైన పనులు ఇప్పటికే పూర్తయ్యాయి.మరోవైపు స్టేషన్‌లో సౌకర్యాలను కొనసాగుతున్నాయి.

# భారీ వర్షాలు, పిడుగులు, ఈదురు గాలులు బీ అలర్ట్..

**అమరావతి, మార్చి 31:** వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి. ద్రోణి ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో మారుతున్న వాతావరణం పై విపత్తుల నిర్వహణ శాఖ తాజా హెచ్చరికలు చేసింది. ఏపీలోని పలు జిల్లాలకు పిడుగ ుపాటుహెచ్చరిక చేసింది. భారీగా ఈదురు గాటులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. అదే సమయంలో వర్షాలు కురస్తాయని వెల్లడించింది. రెండు రోజుల పాటుగా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఏపీలో వాతావరణం మారింది. ద్రోణి ప్రభావం కారణంగా పలు ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో రాగల మూడు గంటల్లో ప్రకాశం, మార్కాపురం, నంద్యాల,చిత్తూరు జిల్లాల్లో



పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. 40-60కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అప్రమత్తం చేసింది. రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావం కారణంగా రానున్న రెండు రోజుల పాటు వాతావరణంలో మార్పులు సంభవించనున్నాయని అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ముఖ్యంగా నేటి నుంచి రెండు రోజుల పాటు విజయనగరం, పార్వతీపురం మన్యం, మరియు పోలవరం పరిసర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.ఈ జిల్లాలకు తాజా అలర్ట్

వాతావరణంలో ఏర్పడుతున్న ఈ అనిశ్చితి వల్ల గాలి వేగం పెరగడంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మరియు ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా ఆకస్మికంగా ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తున్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండటం ప్రమాదకరమని తెలిపారు. పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున పొలాలు, చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల సమీపంలో తలదా చుకోవద్దని సూచించారు. రైతులు, గొర్రెల కాపరులు మరియు కూలీలు వర్షం కురిసే సమ యంలో సురక్షితమైన భవనాల్లోకి వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షం మరియు గాలివానల వల్ల కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందని, వాహనదారులు ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలని సంస్థ తెలిపింది.

# చల్లపల్లి పేలుడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత

**కృష్ణా జిల్లా:** చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన వాహనంలో పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. సీజ్ చేసిన టపాసులను తరలిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో ఎస్సై సహా నలుగురు పోలీసు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరాలు వెల్లడించారు. గతంలో స్వాధీనం చేసుకున్న టపాసులను స్టేషన్‌కు దూరంగా ఉన్న ఒక షెడ్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు వాటిని నిర్వీర్యం చేయడానికి తీసుకెళ్తుండగా ఈ పేలుడు జరిగినట్లు చెప్పారు.ప్రమాదంలో మొత్తం ఐదుగురు పోలీసు సిబ్బంది గాయపడగా, వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్పీ తెలిపారు. గాయపడిన వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి



ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని, ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై అంతర్గతంగా పూర్తి స్థాయి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సీఈవోగా విల్లీ వాల్ష్.. బాధ్యతల స్వీకరణ ఎప్పటినుంచంటే

ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సీఈవోగా విల్లీ వాల్ష్ నియామకమయ్యారు. ఈ విషయాన్ని ఇండిగో సంస్థ అధికారికంగా వెల్లడించింది. ఈ సంస్థ సీఈవోగా ఉన్న పీటర్ ఎల్బర్స్ ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త సీఈవో కోసం చూసిన సంస్థ.. విల్లీ వాల్ష్‌ను నియమించుకుంది. విల్లీ వాల్ష్ గతంలో బ్రిటీష్ ఎయిర్‌వేస్, ఐఏజీ సంస్థలకు సీఈవోగా పని చేశారు. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ)గా వ్యవహరిస్తున్నారు.

ఆయన నియామకంపై ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. విల్లీ తమ సంస్థలో చేరడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎయిర్‌లైన్స్ విభాగంలో ఎన్నో విజయాలు అందుకున్న విల్లీ వాల్ష్ తమ సంస్థకు నాయకత్వం వహించనుండటం ఆనందంగా ఉందన్నారు. అలాగే, ఇండిగోలో తన చేరికపై



విల్లీ వాల్ష్ కూడా ప్రకటన చేశారు. ఇండిగో సంస్థను నడిపించబోతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంస్థకు గొప్ప పునాది, గుర్తింపు ఉందని, సంస్థ కోసం బాధ్యతతో పని చేస్తానని తెలిపారు. ఈ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సంస్థను నడిపించడానికి కృషి చేస్తానని వెల్లడించారు. ప్రస్తుతం ఐఏటీఏలో పని చేస్తున్న విల్లీ వాల్ష్ ఈ సంస్థలో తన పదవీకాలాన్ని ఈ ఏడాది జూలై 31 వరకు నిర్వహిస్తారు.ఆ తర్వాత ఆగష్టు 3 నుంచి ఆయన ఇండిగో సీఈవోగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఇంతకుముందు సీఈవోగా పని చేసిన పీటర్ ఎల్బర్స్ ఇటీవలే రాజీనామా చేశారు. గత ఏడాది డిసెంబర్‌లో ఇండిగో విమానాలు చాలారోజులపాటు క్యాన్సిల్ అయిన సంగతి తెలిసిందే. దీంతో సంస్థపై చాలా విమర్శలు వచ్చాయి.

ఈ నేపథ్యంలోనే ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

నిజానికి ఆయన పదవీ కాలం ఇంకా 18 నెలలు ఉంది.

# టాస్ గెలిచిన పంజాబ్.. ముల్లన్‌పూర్‌లో బోణీ కొట్టేది ఎవరు..



పంతొమ్మిదో సీజన్‌లో పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ తొలి మ్యాచ్‌కు సిద్ధమ య్యాయి. ముల్లన్‌పూర్‌లోని మహారాజా యదవి నింద్ర సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో ఇరుజట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచిన పంజాబ్ సారథి శ్రేయాస్ అయ్యర్ బౌలింగ్ తీసుకున్నాడు.పద్దెనిమిదో సీజన్ మేము గొప్పగా ఆడాం. కానీ, మేము ప్రస్తుతంలోనే ఉండాలనుకుంటున్నాం. మా బ్రాండ్ క్రికెట్ ఆడాలనుకుంటున్నాం అని అయ్యర్ తెలిపాడు. రెండు రోజుల కింద వాన పడడంతో వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందని శుభ్‌మన్ గిల్ అన్నాడు.పంజాబ్ కింగ్స్ తుది జట్టు : ప్రభ్‌సిమ్రన్ సింగ్(వికెట్ కీపర్), కూపర్ కొన్నొల్లీ, శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నేహల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, మార్కో యానట్సన్, గ్జావియర్ బార్ట్‌లెట్, విజయ్ కుమార్, అర్ష్‌దీప్ సింగ్, చాహల్.గుజరాత్ టైటాన్స్ తుది జట్టు : సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), శర్మ, సిరాజ్.

# టీ20 లీగ్‌లో బాల్ ట్యాంపరింగ్.. పాకిస్థాన్ క్రికెటర్‌పై నిషేధం..




స్వదేశంలో జరగుతున్న టీ20 లీగ్‌లో బాల్ ట్యాంపరింగ్ పాల్పడిన పాకిస్థాన్ ఆటగాడు ఫఖర్ జమాన్‌పై నిషేధం పడింది. పాకిస్థాన్ సూపర్ లీగ్ నియమావళిని ఉల్లంఘించిన అతడు రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ విషయాన్ని మంగళవారం ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది. బంతి ఆకృతిని మార్చేందుకు ప్రయ త్నించిన ఫఖర్ ఆర్టికల్ 2.14ను అతిక్రమించాడు. దాంతో, అతడిపై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించింది పాక్ బోర్డు.

అసలేం జరిగిందంటే.. పాకిస్థాన్ ప్రీమియర్ లీగ్‌లో లాహోర్ క్వాలండర్స్ జట్టుకు ఫఖర్ జమాన్ ఆడుతున్నాడు. మార్చి 29న కరాచీ కింగ్స్‌తో మ్యాచ్ సమయంలో అతడు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడడ్డాడు. ఈ విషయాన్ని గుర్తించిన అంపైర్లు లాహోర్ జట్టుకు 5 పరుగుల జరిమానా విధించడంతో పాటు కొత్త బంతిని తీసుకున్నారు. ఫఖర్ తీరును తప్పుబట్టిన అంపైర్లు షాహిద్ సైకత్, ఫైజల్ ఖాన్ అఫ్రీది.. టీవీ అంపైర్ అసిఫ్ యాకూబ్, ఫోర్త్ అంపైర్ తారీక్ రషీద్‌లు క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు.అయితే.. ఫఖర్ మాత్రం తాను ఏ తప్పు చేయలేదని బుకాయించాడు. దాంతో, అతడిపై క్రమశిక్షణ కమిటీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా అతడు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన ఆధారాలు మ్యాచ్‌ల నిషేధం విధించారు.

# ఐపీఎల్ ప్లేఆఫ్స్ చేరేవి ఈ నాలుగు జట్లే- టీమిండియా స్టార్

ఐపీఎల్ 2026 సీజన్ రానురాను రసవత్తరంగా మారుతోంది. ఇప్పటివరకు మూడు మ్యాచ్ లు ముగిశాయి. ఈ మూడింట్లోనూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ విజయం సాధించాయి. తమ ప్రత్యర్థులను చిత్తు చేశాయి. ఇంకాస్సేపట్లో నాలుగో మ్యాచ్ జరుగనుంది. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ తలపడనున్నాయి. చండీగఢ్ దీనికి వేదిక. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.ఈ పరిస్థితుల మధ్య ప్లేఆఫ్స్ అంచనాలు సైతం వెలువడుతున్నాయి అప్పుడే. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ తుది నాలుగు జట్లపై తన అంచనా వెల్లడించాడు. తన సొంత జట్టుకే మొదటి ప్రాధాన్యత ఇచ్చాడు. ఓ పాడ్‌క్యాస్ట్ లో అతను మాట్లాడాడు. తన కేరీర్, విరాట్ కోహ్లీతో తనకున్న అనుబంధం గురించి వివరించాడు. ఈ సీజన్ లో అతను లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడబోతోన్న విషయం తెలిసిందే. 10 కోట్ల రూపాయలకు అతన్ని ఎల్ఎస్జీ కొనుగోలు చేసింది.తన సొంత జట్టు లక్నో సూపర్ జెయింట్స్, గతంలో ఆడిన కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. ఈ సీజన్ లో ప్లేఆఫ్స్ చేరతాయని, పాయింట్ల పట్టికలో తొలి నాలుగు స్థానాల్లో నిలుస్తాయని షమీ అభిప్రాయపడ్డాడు. ఈ నాలుగు జట్లు అత్యంత పటిష్టంగా ఉన్నాయని వ్యాఖ్యానించాడు. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని విభాగాల్లో ఆల్ రౌండర్లు, సమయానుకూలంగా దూకుడుగా ఆడే ప్లేయర్లను కలిగివున్నాయని పేర్కొన్నాడు.

ఈ నాలుగింట్లో ఏ జట్టు ఛాంపియన్ గా నిలుస్తుందని ఇప్పుడే అంచనాకు రాలేమని ఓ ప్రశ్నకు బదులిచ్చాడు. లక్నో సూపర్ జెయింట్స్ 2022లో అరంగేట్రం చేసిన తర్వాత రెండు అద్భుతమైన సీజన్లలో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది గానీ.. ఆ తర్వాతి రెండు సీజన్‌లలో నిరాశపరిచింది. 2024 నుండి ప్లేఆఫ్ కు చేరుకోలేదు. ఈ సారి ఈ కొరత




తీరుతుందని మహ్మద్ షమీ ధీమా వ్యక్తం చేశాడు. ఎల్ఎస్జీ కోసం సర్వశక్తులు ధారపోస్తానని చెప్పాడు.విరాట్ కోహ్లీతో తన అనుబంధంపై మహ్మద్ షమీ మాట్లాడాడు. విరాట్ కోహ్లీపై తనకెంతో ప్రేమాభిమానాలు ఉన్నాయని, కోహ్లీతో కలిసి డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం, అతనితో కలిసి ఆడటం అనేది జీవితంలో తిరిగి రాని అద్భుతమైన జ్ఞాపకాలుగా అభివర్ణించాడు. అతనితో దిగిన ఫొటోలన్నింటినీ ట్రయల్ కోసం పంపితే, ఓ ఆర్టిస్ట్ వాటిని అన్నింటినీ ఆయిల్ పెయింట్ గా చిత్రించాడని తెలిపాడు.

# 25 కోట్ల ఆల్ రౌండర్ పై కేకేఆర్ వర్సెస్ ఆస్ట్రేలియా.. తేల్చేసిన హెడ్ కోచ్..

ఐపీఎల్ 2026 అత్యధిక రేటు 25.20 కోట్లకు కొనుగోలు చేసిన ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ ఇప్పుడు కోల్ కతా నైట్ రైడర్స్ కు పనికిరాకుండా పోతున్నాడు. భారీ అంచనాలతో కొనక్కున్న ఈ ఆటగాడు..తన గాయాన్ని కారణంగా చూపుతూ బౌలింగ్ చేసేందుకు ఇష్టపడటం లేదు. క్రికెట్ ఆస్ట్రేలియా సూచనలతోనే అతను ఇలా బౌలింగ్ చేయకుండా తప్పించుకుంటున్నాడని భావిస్తున్న కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే బహిరంగంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కుతున్నాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా ఇరుకునపడింది.

ముంబై ఇండియన్స్ తో ఆడిన తొలి మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ 220 పరుగులు చేసినా బౌలింగ్ పసలేక ఆరు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్ బౌలింగ్ కు దించలేదు. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో



మ్యాచ్ తర్వాత కెప్టెన్ అజింక్య రహానే స్పందించాడు. గ్రీన్ తో ఎందుకు బౌలింగ్ చేయించలేదన్న ప్రశ్న అడిగితే క్రికెట్ ఆస్ట్రేలియానే అడగమని సూచించాడు.దీంతో ఇరుకునపడిన క్రికెట్ ఆస్ట్రేలియా.. గ్రీన్ కు వెన్నునొప్పి ఉందని, అందుకే బౌలింగ్ కు దూరంగా ఉండాలని సూచించినట్లు వెల్లడించింది. అలాగే గ్రీన్ గాయం విషయం కేకేఆర్ కు ముందుగానే చెప్పినట్లు కూడా తెలిపింది. 10-12 రోజుల పాటు అతను బౌలింగ్ చేయలేడని చెప్పేసింది. అయినా విమర్శల జడి ఆగలేదు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా తమ హెడ్ కోచ్ ఆండ్రూ మెక్ డొనాల్డ్ తో వివరణ ఇప్పించింది. ఐపీఎల్‌లోనూ, ఆస్ట్రేలియా క్రికెట్ లోనూ కామెరాన్ గ్రీన్ భారీ అంచనాలను ఎదుర్కొంటున్నాడని, కానీ అతని కెరీర్ ఉన్నత స్థాయిలో ఉందని, వాటన్నింటినీ సమతుల్యం చేసుకునే సత్తా ఆ ఆల్‌రౌండర్‌కు ఉందని ఆసీస్ హెడ్ కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ అన్నారు.

ఐపీఎల్‌లో భారీ అంచనాలు ఉన్నాయని, అలాగే ఆస్ట్రేలియా జట్టును తీర్చిదిద్దే ఏ ఆల్‌రౌండర్‌పైనైనా భారీ అంచనాలు ఉంటాయని, ఇది అన్యాయం కాదని తెలిపాడు. కానీ ఆల్‌రౌండర్లు ఏదో ఒక విధంగా జట్టుకు తమ వంతు సహకారం అందించాలనే అంచనాలు ఉంటాయన్నాడు.

# ఈడెన్ గార్డెన్స్‌లో టెస్టులకు బ్రేక్.. గంగూలీ రియాక్షన్ ఇదే



భారత్‌లో టెస్టు మ్యాచ్‌లకు కొన్ని మైదానాలు కేరాఫ్. ప్రతి సిరీస్‌లో కచ్చితంగా ఆయా స్టేడియాల్లో మ్యాచ్‌లు ఉండేలా భారత క్రికెట్ నియంత్రణ మండలి షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఈ లెక్కన కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో మ్యాచ్ ఉండి తీరుతుంది. అయితే.. ఈసారి 2026-27 షెడ్యూల్‌లో ఈడెన్‌ను కాదని మిగతా వేదికలకు మ్యాచ్‌లు కేటాయించింది బీసీసీఐ. దాంతో, ఈ విషయంపై రగడ మొదలైంది. అయితే.. ఈ అంశంపై బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ మాత్రం సానుకూలంగా స్పందించాడు.టెస్టు క్రికెట్‌ను మరిన్ని మైదానాలకు విస్తరించాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ క్రమంలోనే 2026-27 సీజన్‌లో భారత జట్టు ఐదు టెస్టులు ఆడనుంది. ఆశ్చర్యంగా వాంఖడే స్టేడియం(ముంబై), ఈడెన్ గార్డెన్స్(కోల్‌కతా)లు మాత్రం వేదికలుగా ఎంపికవ్వలేదు. దాంతో, ఘన చరిత్ర కలిగిన ఈ రెండు మైదానాల్లో మ్యాచ్‌లు ఆడించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే.. టెస్టు మ్యాచ్‌లను మిగతా వేదికల్లో జరపడం శుభపరిణామం అని క్యాబ్ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అన్నాడు.'ఈడెన్ గార్డెన్స్‌లో పెద్ద టెస్ట్ మ్యాచ్‌లు జరగడం గొప్పగా అనిపిస్తుంది. మాజీ ఆటగాడిగా, బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఈ మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించడానికి ప్రయత్నిస్తా. అయితే.. దక్షిణాఫ్రికాతో టెస్టు మ్యాచ్, ఆపై టీ20 ప్రపంచకప్, ఇప్పుడు ఐపీఎల్ మ్యాచ్‌లు ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్నాయి. ఈడెన్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడించాలని నేను అనుకుంటాను. కానీ, అదే సమయంలో ఇతర మైదానాల్లో కూడా మ్యాచ్‌లు జరగాలిగా' పేర్కొన్నాడు.

# ఐపీఎల్‌తో సీనియర్లు బిజీ.. న్యూజిలాండ్ కుర్రాళ్లకు భలే ఛాన్స్




టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో కంగుతిన్న న్యూజిలాండ్ ఏప్రిల్ నెలలో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లనుంది. సీనియర్లలో చాలామంది ఐపీఎల్ కోసం భారత్‌లో ఉన్నందున.. పలువురు జూనియర్లకు అవకాశమిచ్చారు సెలెక్టర్లు. అనుభవజ్ఞుడైన టామ్ లాథమ్ వన్డే, టీ20 కెప్టెన్సీ అప్పగిస్తూ.. మంగళవారంన్యూజిలాడ్ క్రికెట్ స్క్వాడ్‌ను ప్రకటించింది. వరల్డ్‌కప్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్, స్క్వాడ్‌లోని రచిన్ రవీంద్ర, మార్క్ చాప్‌మన్, డారిల్ మిచెల్.. వంటి కీలక ఆటగాళ్లపై వేటు పడింది.ఆశ్చర్యంగా బంగ్లాదేశ్ పర్యటనకు ఎంపికైన వారిలో సీనియర్లే లేరు. ఇటీవలే పొట్టి ప్రపంచకప్ ఆడిన చాలామంది ఐపీఎల్‌తో బిజీగా ఉన్నందున యువకులకు పట్టం కట్టారు. కొన్ని రోజులకు జట్టుకు దూరమైన పేసర్లు మ్యాట్ ఫిషెర్, విల్ ఓ రూర్కీ, బ్లెయిర్ టిక్నర్‌లకు స్క్వాడ్‌లో చోటు దక్కింది.ఏప్రిల్ నెలలో న్యూజిలాండ్ జట్టు వైట్ బాల్ సిరీస్ కోసం బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లనుంది. టామ్ లాథమ్ సారథ్యంలోని కివీస్ ఆతిథ్య జట్టుతో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. ఏప్రిల్ 17న తొలి వన్డేతో సిరీస్ మొదలవ్వనుంది. ఏప్రిల్ 27న పొట్టి సిరీస్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. ఢాకా, చత్తోగ్రామ్ స్టేడియాల్లో వన్డే, టీ20 మ్యాచ్‌లు జరుగనున్నాయి.న్యూజిలాండ్ వన్డే స్క్వాడ్ : టామ్ లాథమ్(కెప్టెన్), ముహమ్మద్ అబ్బాస్, క్రిస యన్ క్లార్కే, జోష్ క్లార్క్‌సన్, డానే క్లీవర్, డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్, నిక్ కెల్లీ, జైడెన్ లెనాక్స్, విల్ ఓ రూర్కీ, బెన్ సియర్స్, నాథన్ స్మిత్, బ్లెయిర్ టక్నర్, విల్ యంగ్.న్యూజిలాండ్ టీ20 స్క్వాడ్ : టామ్ లాథమ్(కెప్టెన్), మ్యాట్ ఫిషెర్, టిమ్ రాబిన్సన్, కటెనె క్లార్కే, డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్, బెన్ సియర్స్, క్రిస్టియన్ క్లార్కే, బెవిన్ జాకబ్స్, నాథన్ స్మిత్, జోష్ క్లార్క్‌సన్, నిక్ కెల్లీ, ఇష్ సోధీ, డానే క్లీవర్, జైడెన్ లెనాక్స్, బ్లెయిర్ టిక్నర్.

# అతి చెత్త రికార్డ్ వీళ్ల కంటే ఎంతో నయం

ఈ ఐపీఎల్ సీజన్‌ను రాజస్థాన్ రాయల్స్ అద్భుత విజయంతో ప్రారంభించింది. సోమవారం రాత్రి గువాహటి స్టేడియంలో జరిగిన ఏకపక్ష పోరులో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ పరాజయం చెన్నైకి ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యంత భారీ ఓటమిగా నమోదైంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు చేదు అనుభవాన్ని మిగిల్చింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ తరఫున యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 15 బంతుల్లోనే మెరుపు అర్ధశతకం సాధించి అబ్బురపరిచాడు. అతని విధ్వంసకర ఇన్నింగ్స్ జట్టుకు సునాయాస విజయాన్ని అందించడమే కాకుండా, నెట్ రన్ రేట్‌ను గణనీయంగా పెంచింది. ప్రస్తుతం ఐపీఎల్ టేబుల్ లో టాపర్ గా నిలిచిందీ జట్టు. తొలుత చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే తడబడ్డారు. నిర్ణీత 19.4 ఓవర్లలో కేవలం 127 పరుగులకే ఆలౌట్ అయ్యారు. గత సీజన్‌లో జట్టును వెంటాడిన బ్యాటింగ్ సమస్యలు ఈ కొత్త సీజన్‌లోనూ కొనసాగాయి. ఏ ఒక్క బ్యాటర్ కూడా క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. చెన్నై ఇన్నింగ్స్‌లో అయిదు సిక్సర్లు మాత్రమే నమోదయ్యాయి.లోయర్ ఆర్డర్ బ్యాటర్ జేమీ ఓవర్టన్ 36 బంతుల్లో 43 పరుగులు చేసి కాస్త పోరాడగలిగాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (11 బంతుల్లో 6 పరుగులు), సంజు శాంసన్ (7 బంతుల్లో 6 పరుగులు), సర్ఫరాజ్ ఖాన్ (12 బంతుల్లో 17 పరుగులు), శివమ్ దూబే (4 బంతుల్లో 6 పరుగులు) వంటి కీలక ఆటగాళ్లు తొందరగా పెవిలియన్ చేరారు. వరుసగా వికెట్లు కోల్పోవడం జట్టు దెబ్బకొట్టి ంది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు చక్కటి ప్రదర్శన కనబరిచారు. చెన్నైని కట్టడి చేశారు. జోఫ్రా ఆర్చర్, రవీంద్ర జడేజా, నాంద్రే బర్గర్ వంటి ప్రధాన బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్లపై తీవ్ర ఒత్తిడిని పెంచారు. వారి పటిష్టమైన బౌలింగ్ విభాగం చెన్నైకి పరుగుల వేగాన్ని పెంచే అవకాశం ఇవ్వలేదు. 128 పరుగులను ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ సిక్సర్లు, బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. సూర్యవంశీ



మెరుపు అర్ధశతకంతో జట్టు విజయం సునాయాసమైంది. 12.1 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సూర్యవంశీ 17 బంతుల్లో 52 పరుగులు చేసి కంబోజ్ బౌలింగ్‌లో సరఫరాజ్ ఖాన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్ (9 బంతుల్లో 18 పరుగులు) వేగంగా ఆడాడు. చివరకు యశస్వి జైస్వాల్, కెప్టెన్ రియాన్ పరాగ్ కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ జైత్రయాత్రలో మ్యాట్ హెన్రీ, ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్ వంటి చెన్నై బౌలర్లు రాజస్థాన్ దూకుడును అడ్డుకోలేకపోయారు. ఈ ఓటమితో ఓ చెత్త రికార్డును మూటగట్టుకుంది చెన్నై సూపర్ కింగ్స్.

బుధవారం, ఏప్రిల్ 01, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# అమెరికాలో 3 రోజుల ముందే విడుదలైన 'రామాయణ' గ్లింప్స్.. రణ్‌బీర్ లుక్ చూసి ఏడ్చేసిన ఫ్యాన్స్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో, ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'కు సంబంధించిన భారీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేకమైన గ్లింప్స్ 'రామ'ను అమెరికాలోని లాస్ ఏంజిల్స్ జరిగిన ఒక ప్రత్యేక ఈవెంట్‌లో చిత్ర బృందం ప్రదర్శించినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలోని విజువల్స్, రణ్‌బీర్ కపూర్ లుక్‌ను అక్కడి ఐమాక్స్ స్క్రీన్‌పై చూసిన విదేశీ ప్రేక్షకులు షాక్‌కి గురి అయినట్లు తెలుస్తుంది. అత్యంత రహస్యంగా ఈ టీజర్‌ను ప్రదర్శించగా.. ఈ టీజర్‌లో రణబీర్ కపూర్ 'రాముడు'గా బోటులో కూర్చుని వెనక్కి తిరిగే ఒక్క సీన్ థియేటర్లలో పూనకాలు తెప్పించిందని, చూసిన కళ్లలో నీళ్లు తిరిగాయని పలువురు నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఇక ఈ ఈవెంట్‌లో హీరో రణబీర్ కపూర్‌తో పాటు దర్శకుడు నితీష్ తివారీ, నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొన్నారు.గ్లింప్స్ అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో శ్రీరాముడి పాత్ర గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. 'శ్రీరాముడు కొన్ని శతాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది ప్రజల మనస్సాక్షిని నడిపిస్తున్న మార్గదర్శి. మనం వెళ్ళిపోయిన తర్వాత కూడా ఆయన అలాగే ఉంటారు. కష్ట సమయాల్లో మానవ స్ఫూర్తి ఎంత గొప్పగా పోరాడగలదో ఆయన మనకు నేర్పించారు. ఆయన దయ, ధైర్యం, ధర్మం మరియు క్షమాగుణాలకు ప్రతీక. అందుకే ఆయనను 'మర్యాదా పురుషోత్తముడు' అంటారు. ఇలాంటి గొప్ప పాత్రను పోషించే అవకాశం రావడం నా అదృష్టం' అని రణబీర్ పేర్కొన్నారు.మరోవైపు ఈ 'రామ' గ్లింప్స్‌ను భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియుల కోసం ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి సందర్భంగా అధికారికంగా విడుదల చేయనున్నారు. సెన్సార్ బోర్డు నుంచి ఈ గ్లింప్స్ ఇప్పటికే అనుమతిని పొందగా.. దీని నిడివి 2 నిమిషాల 38 సెకన్లు ఉంటుందని సమాచారం. దీనికి 'ఖ' సర్టిఫికేట్ లభించింది. ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా, సీతగా సాయి పల్లవి, రావణుడిగా కేజీఎఫ్ ఫేమ్ యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్, నటిస్తున్నారు.






# అల్లు అర్జున్ బర్త్ డేకు అలాంటి ప్లాన్ ఏం లేదట.. 6పై కొత్త వార్త ఇదే

పుష్ప 2 ది రూల్ తర్వాత అల్లు అర్జున్ నటిస్తోన్న చిత్రం ాా22ఇాా6 (వర్కింగ్ టైటిల్). కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఏప్రిల్ 8న స్పెషల్ గ్లింప్స్ వీడియో ఉండబోతుందంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే.అయితే అలాంటిదేమి లేదట. తాజా టాక్ ప్రకారం బర్త్ డేన ఎలాంటి వీడియో కంటెంట్ లేకుండా కేవలం టైటిల్ పోస్టర్‌ను మాత్రమే వదలబోతున్నారట. ఈ విషయాన్ని నిర్మాత బన్నీ వాసు ఓ ఈవెంట్‌లో చెప్పాడు. టైటిల్, పోస్టర్ రాబోతుంది. నాకు తెలిసినంతవరకు విజువల్ కంటెంట్ ఏం రిలీజ్ చేయడం లేదు. ఇది ప్రత్యేకమైన సినిమా అని ప్రకటించినప్పటికీ ప్రస్తుతానికి ఎలాంటి విజువల్ కంటెంట్‌ను రిలీజ్ చేయకుండా వెనక్కి తగ్గారని చెప్పాడు. కాగా ఫాంటసీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి తాజా వార్తతో అభిమానులు నిరాశకు లోనవుతున్నారు. డ్యూడ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న సాయి అభ్యాంకర్ ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.





# 'కథనార్' ట్రైలర్ రిలీజ్.. అనుష్క మరోసారి పీరియాడిక్ అవతారంలో మెప్పించనుందా




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపా లన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి.ఇక అనుష్క ఫ్యాన్స్ మాత్రం ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నారు. 'బాహుబలి' తరహాలోనే ఇస్తోంది.

# లైన్‌లో మూడు సినిమాలు.. నితిన్ మళ్లీ ట్రాక్‌పైకి వచ్చేనా

టాలీవుడ్ యాక్టర్ నితిన్ పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేశాడని తెలిసిందే. ఈ చిత్రాన్ని టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా వస్తున్న ఈ చిత్రానికి దర్శకుడెవరనేది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేసింది. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చేసింది. ఈ మూవీని కొత్త డైరెక్టర్ టేకోవర్ చేయబోతున్నాడట.ఇదిలా ఉంటే నితిన్ మరోవైపు ఆయ్ ఫేం అంజి కే మణిపుత్ర డైరెక్షన్‌లో కూడా ఓ సినిమాను చేయబోతుండగా.. దీనికి సంబంధించి చాలా రోజుల కిందే అధికారికంగా ప్రకటన కూడా వెలువడింది. అయితే ఈ సినిమా ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీని రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిఖితా రెడ్డి నిర్మించనుంది. తిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి.



# భారీగా ఆస్తులు కూడబెట్టిన త్రిష.. తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో వీటిపై తీవ్ర చర్చ

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23వ తేదీన జరగనున్నాయి. మే నాలుగో తేదీన ఫలితాలు వెలువడతాయి. డీఎంకే, అన్నాడీఎంకేకు పోటీగా హీరో విజయ్ తమిళగ వెట్రి కళిగం టీవీకే పార్టీని స్థాపించారు. ఇటీవల జరిగిన సర్వేలో విజయ్ పార్టీ కింగ్ మేకర్ అయ్యే అవకాశం ఉందని, 15 శాతం ఓట్లను దక్కించుకుంటుందని తేలింది. దీంతో బీజేపీ అప్రమత్తమైంది. ఎలాగైనా ఎన్డీయే కూటమిలోకి తీసుకురావాలని ప్రయత్నించి విఫలమైంది. ఇదే తరుణంలో ఎన్నికల గురించి ఎంత చర్చ జరుగుతుందో, హీరోయి త్రిష గురించి కూడా అదేస్థాయిలో చర్చ జరుగుతోంది. దీనికి కారణం.. విజయ్, త్రిష సన్నిహితంగా ఉండటమే. పేరు చెప్పకపోయినా ఇదే కారణాన్ని చూపిస్తూ విజయ్ భార్య విడాకుల కోసం కోర్టుకెక్కారు.రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులుకొన్ని సంవత్సరాలుగా టాప్ హీరోయిన్ గా రాణిస్తున్న త్రిష ఆస్తుల గురించి తమిళనాడు వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. త్రిషకృష్ణన్ మొత్తం ఆస్తుల నికర విలువ రూ. 100 కోట్ల వరకు ఉంటుందని అంచనా. చెన్నైలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో సుమారు రూ. 7 కోట్ల విలువైన ఒక లగ్జరీ బంగళా ఉంది. దీంతో పాటు, హైదరాబాద్‌లో షూటింగ్స్ సమయంలో బస చేయడానికి దాదాపు రూ. 6 కోట్ల విలువైన మరో విలాసవంతమైన ఫ్లాట్ కూడా కొనుగోలు చేసింది. కేవలం ఇళ్లే కాకుండా, రియల్ ఎస్టేట్ రంగంలో ఆమె పెట్టిన తెలివైన పెట్టుబడులు ఆస్తిని మరింత పెంచాయి. ఎక్కువ ఆదాయాన్ని రియల్ ఎస్టేట్ వైపు మళ్లించి ఆస్తులను భారీగా పెంచుకుంది.

భారీగా పెరిగిన పారితోషికంఒకప్పుడు ఒక్కో సినిమాకు రూ. 3 నుండి 5 కోట్లు తీసుకున్న త్రిష, 'పొన్నియిన్ సెల్వన్', 'లియో' వంటి పాన్ ఇండియా సినిమాల విజయాల తర్వాత తన పారితోషికాన్ని భారీగా పెంచారు. ప్రస్తుతం ఆమె ఒక్కో ప్రాజెక్టుకు రూ. 10 కోట్ల నుండి రూ. 12 కోట్ల వరకు వసూలు చేస్తున్నారు. హీరోయిన్ల కొరత ఎదుర్కొంటున్న సీనియర్ హీరోలకు ఇప్పటికీ ఆమె మొదటి ఛాయిస్‌గా ఉన్నారు. సినిమాల ద్వారా వచ్చే ఆదాయమే కాకుండా, బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా త్రిష భారీగా సంపాదిస్తున్నారు. ప్రస్తుతం ఆమె సుమారు 10కి పైగా జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లకు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో బ్రాండ్ యాడ్ షూట్ కోసం ఆమె రూ. 1 కోటి నుండి రూ. 2 కోట్ల వరకు తీసుకుంటున్నారు.



# ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న టోవినో థామస్.. కారణం ఏంటంటే

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న ప్రాజెక్ట్‌లో ( 'డ్రాగన్' వర్కింగ్ టైటిల్) మలయాళ స్టార్ హీరో టోవినో థామస్ ఒక కీలకమైన పాత్రలో నటించబోతున్నారంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై స్పందిస్తూ.. తాను ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు తెలిపాడు టోవినో థామస్.తన తాజా మలయాళ చిత్రం 'పళ్లిచట్టాంబి' ప్రమోషన్స్‌లో పాల్గొన్న టోవినో థామస్ 'డ్రాగన్' సినిమాలో తాను నటించడం లేదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ సినిమాలో నటించాలనే ఆశ తనకు బలంగా ఉన్నప్పటికీ, తాను ఒప్పుకున్న ఇతర సినిమాల వల్ల డేట్స్ కేటాయించడం సాధ్యపడలేదని ఆయన వివరించారు. ఈ కాల్‌షీట్ల సమస్య కారణంగానే ఇంతటి భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. 'డ్రాగన్' చిత్రంలో టోవినో ఒక పవర్‌ఫుల్ విలన్ రోల్‌లో గానీ, లేదా హీరోకి సమానమైన ఒక బలమైన పాత్రలో గానీ కనిపిస్తారని అంతా భావించారు.
ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్‌తో మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# అఫీషియల్: సల్మాన్ ఖాన్ వంశీ పైడిపల్లి సినిమాలో హీరోయిన్‌గా నయనతార

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో మరో భారీ క్రేజీ కాంబినేషన్ సెట్ అయింది. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా పరిచయం చేశారు మేకర్స్. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణ సంస్థకు ఇది 63వ చిత్రం కావడం విశేషం.
ఈ అప్‌డేట్‌ను వెల్లడిస్తూ.. ాాఎజ63 ప్రాజెక్ట్‌లోకి ది క్వీన్ అడుగుపెట్టింది.. ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లోకి నయనతారను ఆహ్వానించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చిత్ర బృందం రాసుకొచ్చింది. నయనతార ఇప్పటికే షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టి రికార్డు స్థాయి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు మరోసారి బాలీవుడ్ అగ్ర హీరో అయిన సల్మాన్ ఖాన్‌తో ఆమె జతకట్టడం భారతీయ సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ముగ్గురు దిగ్గజాలైన సల్మాన్ ఖాన్, నయనతార మరియు వంశీ పైడిపల్లి కలయికలో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకుతున్నాయి. దర్శకుడు వంశీ పైడిపల్లి గతంలో దళపతి విజయ్ సరసన 'వారసుడు' (వారిసు) సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్‌ను ఆయన ఎలాంటి సరికొత్త కథతో చూపించబోతున్నారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర బృందం త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.




# 40 దేశాల్లో.. అండర్ వరల్డ్ డాన్‌గా జూనియర్ ఎన్టీఆర్ విశ్వరూపం

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' సినిమా గురించి ప్రస్తుతం ఫిలిం నగర్‌లో వినిపిస్తున్న వార్తలు ఎన్టీఆర్ అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉన్నాయి. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రకు సంబంధించిన లీకులు బయటకు వస్తున్నాయి. ఇవి చాలా ఆసక్తి కరంగా ఉన్నాయి. డ్రాగన్ సినిమాలో అండర్ వరల్డ్ డాన్‌గా ఎన్టీఆర్ కనిపించబోతున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో హీరోలను అత్యంత శక్తివంతంగా, ఇంటెన్స్ మాస్ లుక్‌లో చూపిస్తారన్న సంగతి తెలిసిందే 'డ్రాగన్'లో కూడా ఎన్టీఆర్ ఒకే ప్రాంతంలో మాఫియా డాన్ లా కాకుండా అంతర్జాతీయస్థాయి మాఫియా డాన్ పాత్రలో కనిపించబోతున్నారని తెలుగు సినీ పరిశ్రమలో వార్త చక్కర్లు కొడుతోంది.ఈ కథ చైనాకు చెందిన ఒక ప్రముఖ గ్యాంగ్‌స్టర్ జీవితం ఆధారంగా రూపొందిస్తున్నారంటున్నారు. సాధారణ స్థాయి నుండి ఒక సామ్రాజ్యాన్ని శాసించే స్థాయికి ఎదిగే 'డ్రాగన్' లాంటి వ్యక్తిగా ఎన్టీఆర్ పాత్ర ఉంది. మొదటి నుంచి ఎన్టీఆర్ నెగెటివ్ పాత్రలకు బాగా ఆకర్షితులవుతుంటారు. ఇందులో కూడా నెగటివ్ షేడ్స్‌తో కూడిన గ్రే క్యారెక్టర్‌గా ఉంటుందని తెలుస్తోంది. శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించేలా, ఎన్టీఆర్ తన మార్క్ డైలాగ్ డెలివరీతో ఈ పాత్రకు ప్రాణం పోస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. డ్రాగన్ నిర్మిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ సుమారు 15 కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ పాత్ర కోసం ఒక ప్రత్యేకమైన విలాసవంతమైన హౌస్ సెట్‌ను నిర్మించింది. జార్జియా, హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ జరుపుకుంది. జోర్డాన్‌లో కొన్ని కీలకమైన యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించారు. మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ ఇందులో ప్రతి నాయకుడిగా నటిస్తున్నారు. 'కాంతార 2' ఫేమ్ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది.



Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567